కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 27 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 144, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## పాకిస్థాన్‌లో ఉగ్ర కిరాతకం

### ప్రయాణికులపై దుండగుల కాల్పులు.. 23 మంది దుర్మరణం



లాహోర్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్) పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. కొందరు సాయుధులు రహదారిని అడ్డగించి, వాహనాల నుంచి ప్రయాణికుల్ని కిందికి దింపేసి కాల్పులు జరిపారు. బలూచిస్థాన్ లోని ముసాఖెల్ జిల్లాలో సోమవారం జరిగిన ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని డాన్ విరీడియా సంస్థ వెల్లడిరచింది ముసాఖెల్ జిల్లాలోని రరాషమ్‌లోని రహదారిపై ఈ ఘటన ..మిగతా 2లో

## గీత బోధనలతో ప్రభావితమైన మానవాళి

కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం, విపక్ష నేతలు



2



## కాశ్మీర్ స్టార్ కాంపెయినర్‌గా మోడీ

### 40 మందితో బీజేపీ ప్రచార సారథుల జాబితా

న్యూఢిల్లీ ఆగస్ట్ 26(నిఘా న్యూస్) జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారం విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ..మిగతా 2లో

# తెలంగాణలో... వైరల్ ఫీవర్స్

### ఒకేరోజు ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు బాధితులు

- ప్రతి జ్వరాన్ని డెంగ్యూ అని ప్రైవేట్ ఆస్పత్రుల వసూళ్లు
- ఆసుపత్రులకు క్యూ కడుతున్న రోగులు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక్కో బెడ్‌పై ఇద్దరు, ముగ్గురికి చికిత్స
- లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యున్ని సంప్రదిస్తే త్వరగా కోలుకునే అవకాశం



రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేసిన కేటీఆర్

హైదరాబాద్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్) తెలంగాణలో వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ ఫీవర్స్‌తో ఒకే రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామంలో ఈడుపుగంటి సామ్రాజ్యం (67) అనే మహిళకు వారం కింద జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరారు. అక్కడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అటు, ఇదే మండలం

డెంగీ ఉదయం పూట కుట్టే ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే ఓ సాధారణ జ్వరం

బ్రహ్మళకుంటకు చెందిన బానోతు కృష్ణ (50)కు వారం కింద ప్లేట్‌లెట్స్ పడి పోవడంతో కల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల కిందటే ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ..మిగతా 2లో



## త్వరలో 35 వేల ఉద్యోగ నియామకాలు

- విద్యార్థుల పోరాటంతోనే తెలంగాణ సాధ్యం
- నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం
- త్వరలోనే యూనివర్సిటీల్లో వీసీల నియామకం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ వెల్లడి

హైదరాబాద్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్) నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయ బోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు.ఇతర ఉద్యోగాలు కావచ్చు. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై ..మిగతా 2లో

## నాపై బుల్లెట్ల వర్షం కురిపించండి

బుల్లోజర్లను మాత్రం దింపకండి బండ్లగూడ స్కూల్ కూల్చొద్దని అక్బరుద్దీన్ వినతి



హైదరాబాద్ ఆగస్ట్ 26 (నిఘా న్యూస్) హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై ..మిగతా 2లో

## చెక్ పోస్టులకే పరిమితమైన రవాణా శాఖ

- ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడంలో నిర్లక్ష్యం
- వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యం
- చెక్ పోస్టుల్లో విధులకే ప్రాధాన్యత
- ఫిట్‌నెన్ లేని వాహనాలపై తనిఖీలు శూన్యం



హైదరాబాద్ ఆగస్టు 26 (నిఘా న్యూస్) రాష్ట్రంలో ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే శాఖలను రవాణా శాఖను ప్రముఖంగా పేర్కొనవచ్చు. ఇందులో తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత శాఖ తరపున 15 చెక్ పోస్టులు కలిగి ఉన్న రాష్ట్రం. వీటివల్ల ప్రయోజనం రాష్ట్ర ఖజానాకు ఏమాత్రం ఉపయోగం లేదు. ప్రతి చెక్ పోస్ట్ లో రోజుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు సంబంధించి కలెక్షన్లలో, ప్రభుత్వానికి రాబడి ఎంతనో గమనించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బు కంటే చెక్పోస్ట్ లో ఉన్న ఎంవిఐలు/ ఏం వి ఐ లు వాళ్ల కలెక్షన్ ఎక్కువ. ఇది అందరికీ తెలిసిన విషయమైనప్పటికీ ప్రభుత్వం చేపట్టిన చర్యలు మాత్రం శూన్యం. ఒక్కో చెక్ పోస్ట్ లో ఒక ఇన్స్పెక్టర్ కు ఎనిమిది గంటల డ్యూటీ ఉండగా ఎనిమిది గంటలలో ఒక్కొక్క ఇన్స్పెక్టర్ లక్షల్లోనూ, ఇంకా కొన్ని చెక్ పోస్టులలో పది నుంచి 12 లక్షలు చెక్ పోస్టులలో వసూలు చేస్తున్నారని అనుమానాలు ఉన్నాయి. ఎసిబికి తెలుసు గత గవర్నమెంట్లో 10 సంవత్సరాలు ఒక్క చెక్ పోస్ట్ రైడ్ కాకపోగా ఇప్పుడే ఎందుకు ఏసీబీ అధికారులు ఆఫీసులకు పరిమితం అయ్యారు అంటే చెక్ పోస్ట్ నుంచి పై ..మిగతా 2లో

## త్వరలోనే చెత్తపన్ను రద్దు

### తుడాలో ప్రజాధనం దుర్వినియోగం

- టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణ
- తిరుపతి పట్టణాభివృద్ధి సమీక్షలో మంత్రి నారాయణ



తిరుమల ఆగస్ట్ 26(నిఘా న్యూస్) వైసీపీ పాలనలో అవినీతి కొత్త పుంతలు తొక్కిం దని మంత్రి నారాయణ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖల వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమయ్యాయని అన్నారు. మున్సిపల్ శాఖలోని సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్నును కూడా త్వరలోనే రద్దు చేస్తామని తెలిపారు. తిరుపతి నగర పాలిక, పట్టణాభివృద్ధి అధికారులతో మంత్రి నారాయణ సవిరీక్ష నిర్వహించారు. తిరుపతిలో తాగునీటి సరఫరా, యూడీఎస్ ల పనితీరుపై సవిరీక్ష చేశారు. కండలేరు, బాలాజీ ..మిగతా 2లో

## కవితను స్వాగతించేందుకు 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి కేటీఆర్

### కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకమా..!

హైదరాబాద్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావుతోపాటు 20 మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు.లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఖచ్చితంగా బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కేటీఆర్ ఉన్నారు. అందుకే జైలు నుంచి వచ్చే కవితకు స్వాగం చెప్పేందుకు అందరితో కలిసి వెళ్తున్నట్లుగా బీఆర్స్ లవర్గాలు చెబుతున్నాయి. కవిత మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా క్రమంగా దిగజారుతోంది. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు వరుసగా బెయిళ్లు వస్తున్నాయి. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ కూడా ఇచ్చింది. కవిత తరఫున ప్రమఖ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ నమ్మకం పెట్టుకుంది. కవితకు వచ్చే వారంలో బెయిల్ వస్తుందని గత నెలాఖరులో కేటీఆర్ భావం వ్యక్తం చేశారు. అయితే బెయిల్ రాలేదు. వాయిదా ..మిగతా 2లో





## కొనసాగుతున్న... హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్ ఆగస్ట్ 26 (నిఘా న్యూస్): నగరంలో హైడ్రా కూల్చివేతలు ఆక్రమణదారుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. వరసగా కూల్చివేతలు చేస్తూ అక్రమార్కుల గుండెల్లో హైడ్రా నిద్రపోతోంది. పేద, ధనిక, సినిమా స్టార్లు, రాజకీయ నేతలు ఇలా ఎవరినీ వదిలిపెట్టకుండా కబ్జాలకు అడ్డుకట్ట వేస్తోంది. ప్రభుత్వ స్థలాన్ని అంగులం ఆక్రమించిన తీవ్రంగా స్పందిస్తోంది. తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాయదుర్గం సర్వే నంబర్ 3, 4, 5, 72లోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన ..మిగతా 2లో

## కంగనా వ్యాఖ్యలతో సంబంధం లేదు

### కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలకు పార్టీ బాధ్యత వహించబోదు

రైతు నిరసనలపై చర్యలు తీసుకోని పక్షంలో బంగ్లాదేశ్ పరిస్థితులని వ్యాఖ్య

న్యూఢిల్లీ ఆగస్ట్ 26 (నిఘా న్యూస్) బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌కు పార్టీ హైకమాండ్ షాకిచ్చింది. రైతు నిరసనల విషయంలో ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకుంటే మన దేశంలో కూడా బంగ్లాదేశ్ లాంటి సంక్షోభం ఏర్పడవచ్చంటూ ఆమె చేసిన వ్యాఖ్యలతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ ప్రకటించింది. కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలకు ..మిగతా 2లో



## తిరుమలలో బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

### టీటీడీ సీవీఎస్‌వో శ్రీధర్



తిరుమల ఆగస్ట్ 26(నిఘా న్యూస్) తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భద్రత ఏర్పాట్లను సోమవారం టీటీడీ సీవీఎస్‌వో శ్రీధర్ పరిశీలించారు. అక్టోబరు 4 నుంచి 12వ తేదీ ..మిగతా 2లో

## 17 ఆసుపత్రులపై సీఐడీ కేసులు

### సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం

హైదరాబాద్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్) సీఎంఆర్ఎఫ్ స్కాంలో 17 ఆస్పత్రులపై సీఐడీ కేసులు నమోదు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌బాద్‌లో ఉన్న హాస్పటల్స్‌పై కేసులు నమోదు అయ్యాయి. ఈ ఆస్పత్రులు ఫేక్ బిల్లులు పెట్టి ..మిగతా 2లో



### కేంద్ర సవరణను వ్యతిరేకించిన...

# తెలంగాణ వక్ఫ్ బోర్డు

**రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో తీర్మానం**

**హైదరాబాద్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ సర్కారు తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ వక్ఫ్ బోర్డు వ్యతిరేకించింది. ప్రతిపాదిత బిల్లు వక్ఫ్ సంస్థలను దెబ్బతీసేలా ఉందని బోర్డు పేర్కొంది. రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశమైంది. సమావేశంలో ఎంపీ, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీతో పాటు బోర్డు సభ్యులు పాల్గొన్నారు. చట్ట సవరణ కోసం ఏర్పాటు చేసిన జాయింట్ వర్కింగ్ కమిటీని కలిసి బోర్డు అభిప్రాయం తెలపాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే, బీజేపీయేతర రాష్ట్రాలకు చెందిన బోర్డుల చైర్మన్లు, సీఈవోలతో సమావేశం కావాలని నిర్ణయించామని ఒవైసీ పేర్కొంది. కేంద్రం తీసుకువచ్చిన అప్రజాస్వామిక వక్ఫ్ చట్ట సవరణ బిల్లును తిరస్కరించిన మొదటి బోర్డు తెలంగాణ వక్ఫ్ బోర్డు అని ఒవైసీ తెలిపారు. బిల్లు తిరస్కరణకు మద్దతు ఇచ్చిన సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# కాశ్మీర్ స్టార్ క్యాంపెయినర్‌గా మోడీ

మొదటి పేజీ తరువాయి...

యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరాం ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

# 17 ఆసుత్రులపై సీఐడీ కేసులు

మొదటి పేజీ తరువాయి...

క్లెయిమ్ చేసుకున్నట్లు విచారణలో బయటపడిరది. వెరిఫికేషన్‌లో హాస్పిటళ్ల బాగోతం బట్టబయల్కెంది. గతంలో ఇదే స్కాంలో నలుగురిని సీపీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి విషయం తెలిసిందే. రెండు హాస్పిటల్స్ నుంచి 6 లక్షల ఫేక్ బిల్లులను ఆస్పత్రుల నిర్వాహకులు క్లెయిమ్ చేసుకున్నారు. వీరిపై ఫోర్జరీతో పాటు చీటింగ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ కుంభోణం తీవ్ర సంచలనం రేపుతోంది. రోగులకు ట్రీట్మెంట్ అందించకుండానే నకిలీ బిల్లులతో సీఎంఆర్ఎఫ్ నిధులను డ్రా చేసుకున్న పలు ఆస్పత్రులు బాగోతాన్ని సీఐడీ గుర్తించింది. రోగులు లేకుండా, వైద్యం చేయకుండా కేవలం కాగితాల్లోనే పెద్ద జబ్బులున్నట్లు పేర్కొంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో సీఎంఆర్ఎఫ్ నిధులను డ్రా చేస్తున్నారంటూ గత ఏడాది రెవెన్యూ శాఖ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ స్కాం బయటపడిరది. ఈ స్కామ్‌లో ఆసుపత్రుల సిబ్బంది, లోకల్ లీడర్లు, అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం హయాంలో జరిగిన కుంభకోణం వెలుగులోకి రావడంతో, సీఎం రేవంత్ రెడ్డి సీఐడీ విచారణకు ఆదేశించారు. మొత్తం 17 ఆస్పత్రులపై సీఐడీ కేసులు నమోదు చేసింది.

### కొనసాగుతున్న...

# హైడ్రా కూల్చివేతలు

మొదటి పేజీ తరువాయి...

భవనాలను కూల్చివేస్తున్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారంటూ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ ఆందోళనకు దిగారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతల పర్వం సాగుతోంది. తెలంగాణ ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణెళి లక్ష్యంగా ఆ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మరోవైపు అధికార పార్టీ నేతలను సైతం హైడ్రా వదిలిపెట్టడం లేదు. ఇలా చిన్నా, పెద్ద తేడా లేకుండా హైడ్రా ఆక్రమణదారుల బెండు తీస్తోంది.

# కంగనా వ్యాఖ్యలతో సంబంధం లేదు

మొదటి పేజీ తరువాయి...

పార్టీ బాధ్యత వహించబోదని స్పష్టం చేసింది. పార్టీ తరపున విధానపరమైన అంశాలపై మాట్లాడే అధికారం కంగనా రనౌత్‌కు లేదని, అందుకు ఆమెకు అనుమతి ఇవ్వలేదని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనలో బీజేపీ క్లారిటీ ఇచ్చింది. కంగనాను సున్నితంగా మందలించిన అధిష్ఠానం వివాదాస్పద వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరింది. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని సూచించింది. సమ్మిళిత అభివృద్ధికి కంగనా కట్టుబడి ఉండాలని సూచించింది. సామాజిక సామరస్య విధానాల విషయంలో పార్టీ నిబద్ధతతో ఉందని పునరుద్ఘాటించింది. కాగా రైతుల ఉద్యమంపై కంగనా రనౌత్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుల ఉద్యమంలో విదేశాల కుట్ర ఉందని అన్నారు. రైతు నిరసలను అదుపు చేయకపోతే బంగ్లాదేశ్ తరహా పరిస్థితులు వస్తాయని అన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో బీజేపీ అధిష్టానం ఈ దిద్దుబాటు చర్యలకు దిగింది. కాగా కంగనా రనౌత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. 2020లో రైతుల నిరసనల సమయంలో పంజాబ్‌కు చెందిన ఒక మహిళా రైతును 'బిల్కిస్ బానో'గా అభివర్ణించింది. అంతకుముందు ఢల్లీలోని షాహీన్ బాగ్‌లో పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్న ఒక వృద్ధురాలిని ఉద్దేశిస్తూ... ఆ మహిళ రూ.100కు అందుబాటులో ఉంటుందని, నిరసనల కోసం ఆమెను తీసుకెళ్లవచ్చునని పేర్కొన్నారు.

# పాకిస్థాన్‌లో ఉగ్ర కిరాతకం

మొదటి పేజీ తరువాయి...

చోటుచేసుకుంది. కొందరు సాయుధులు దారిని అడ్డగించి, అటుగా వస్తోన్న బస్సులు, ట్రక్కుల్లో నుంచి ప్రయాణికుల్ని దింపి, వారి గుర్తింపు తనిఖీ చేశారు. తర్వాత వారిపై కాల్పులు జరపడంతో 23 మంది మృతి చెందారు. అంతేగాకుండా వాహనాలకు నిప్పుపెట్టారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ప్రయాణికులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు విరీడియా పేర్కొంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టీ ఈ దాడిని తీవ్రంగా ఖండిరచారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హావిరీ ఇచ్చారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో పంజాబ్‌కు చెందిన ఆరుగురు కూలీలను గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు. బలూచిస్థాన్‌లోని కెచ్ జిల్లాలో ఆ దారుణం చోటుచేసుకుంది. అవి లక్షిత హత్యలని అప్పట్లో పోలీసులు పేర్కొన్నారు. 2015లో జరిగిన ఘటనలో 20 మంది నిర్మాణ రంగ కార్మికులు కన్నుమూశారు.

# తెలంగాణలో వైరల్ ఫీవర్స్

మొదటి పేజీ తరువాయి...

ప్రాణాలు కోల్పోయాడు. అలాగే, కామారెడ్డి %-% సదాశివనగర్ మండలంలోని భూంపల్లికి చెందిన మనస్విని (11)కి జ్వరం రాగా కుటుంబ సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది. అటు, ఇదే కామారెడ్డి %-% సదాశివనగర్‌లో నరేశ్ (29) అనే వ్యక్తి డెంగీతో మృతి చెందాడు. అలాగే, కరీంనగర్ %-% ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) జ్వరంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇతను స్థానికంగా చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నాడు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురి కాగా కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మరోవైపు, మహబూబాబాద్ %-% కొత్తగూడ మండలం హనుమాన్ తండాలో రాజేందర్, సంధ్య దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులు కుమార్తెకు 5 రోజుల కిందటే జ్వరం వచ్చి తగ్గింది. స్వగ్రామంలో పని ఉందని కూతురితో కలిసి వెళ్తుండగా దారిలో జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమెను నర్సంపేటకు తీసుకెళుతుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు.



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రతి జ్వరాన్ని డెంగీ అని చెప్పి చికిత్స కోసం భారీగా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. 'డెంగీ ఉదయం పూట కుట్టే ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే ఓ సాధారణ జ్వరం. ఇది కార్బో వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. తీవ్ర జ్వరం, తలనొప్పి, కంటి లోపలి భాగం నొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాలు, కీళ్లనొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కన్పిస్తాయి. ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గుతుంది. అవి 20 వేలకు తగ్గినా ఇబ్బంది ఉండదు. తిరిగి అవే వృద్ధి చెందుతాయి. ప్రస్తుత సీజన్‌లో జ్వరాలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. మరికొందరు నిర్లక్ష్యంతో సొంత వైద్యం చేసుకుంటున్నారు. అలా కాకుండా లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యుని సంప్రదిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారులూ సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో డెంగీ, విష జ్వరాల విజృంభణపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 'రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఒక్కరోజులో 5 మంది డెంగీతో చనిపోయినట్లు వార్తాకథనాలు పేర్కొంటున్నాయి. ఈ డేటాను ఎవరు ఎందుకు దాచిపెడు తున్నారని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవని, చాలా ఆస్పత్రుల్లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలో 35 వేల ఉద్యోగ నియామకాలు

మొదటి పేజీ తరువాయి...

మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకియ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్దులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈ పథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేక పోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామన్నారు. యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20 వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడిరచారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశ పూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపి రఘురామిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

మొదటి పేజీ తరువాయి...

వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వాహనమండపం, భక్తులు గ్యాలరీలలోనికి వచ్చేందుకు మాడ వీధులలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, గ్యాలరీలలోని ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, తదితర అంశాలను పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట ఈఈలు సుబ్రహ్మణ్యం, సుధాకర్, డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ వరకు భక్తులు క్యూల్కెన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. ఆదివారం స్వామివారిని 84,060 మంది భక్తులు దర్శించుకోగా 34,985 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి భక్తులు సమర్పించుకున్న మొక్కుల ద్వారా హుండీకి రూ. 4.01 కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు.



# త్వరలోనే చెత్తపన్ను రద్దు

మొదటి పేజీ తరువాయి...

జలాశయాల్లో నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి వాసులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగునీటిని వారానికి ఒకసారి పరీక్షించాలని సూచించారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని మంత్రి నారాయణ తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలను తేలుస్తామని స్పష్టం చేశారు. 2014%-%19 మధ్య ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అభివృద్ధి జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర నిధులకు రాష్ట్ర వాటా కేటాయించ లేదని ఆరోపించారు. 2023%-%24లో కేంద్రం కేటాయించిన నిధులను దారి మళ్లించారని అన్నారు. తుడాలో జీతాల కోసమే రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఏ అభివృద్ధి సంస్థకూ లేని రీతిలో తుడాలో ఖర్చులు చేశారని మండిపడ్డారు. ఉద్యోగులను నియమించి సొంత పనులకు వాడుకున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్నిమాపక, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలతో తమ శాఖ సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. ప్రజలను తిప్పకుండా వీల్కెనంత తొందరగా అనుమతులు ఇవ్వాలని ఆదేశించామని చెప్పారు. గత ప్రభుత్వంలో పాలనా మొత్తం అస్తవ్యస్తంగా సాగిందని మంత్రి నారాయణ తీవ్రంగా విమర్శించారు. 19 వందల కోట్ల పురపాలక శాఖ నిధులు ఇతర పనుల కోసం మళ్లించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఒక్క తుడాలో మాత్రమే జీతాల కోసం 15కోట్లు ఖర్చు చేశారన్నారు. గత సర్కారు ఏపీ ఖజానాను ఖాళీ చేసిందని, మళ్లీ పాలన గాడిలో పడాలంటే రెండేళ్లు పడుతుందన్నారు. తిరుపతి టీడీఆర్ బాండ్ స్కామ్‌పై విచారణ కమిటీ వేశామని మంత్రి తెలిపారు. టీడీఆర్ బాండ్స్ వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వాటిల్లిందన తెలిపారు. త్వరలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా టీడీఆర్ బాండ్స్ రిలీజ్ చేస్తామని మంత్రి హావిరీ ఇచ్చారు. త్వరలో ఏపీలో టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన కొత్త సాఫ్ట్‌వేర్‌తో సులువుగా అనుమతి తీసుకునే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. టీడీఆర్ స్కామ్‌పై విచారణ వేగవంతంగా జరుగుతోందని మంత్రి నారాయణ వెల్లడించారు.

# చెక్ పోస్టులకే పరిమితమైన రవాణా శాఖ

మొదటి పేజీ తరువాయి...

అధికారులకు ఎంత ముడుపులు చెల్లిస్తున్నారనేది ఇందుకు నిదర్శనంగా మిగిలాయి. అంతేకాదు ఇసుక ఓవర్ లోడ్ల కేసులు రాసినప్పుడు మైనింగ్ తప్పనిసరి కట్టాలి. కానీ గత సంవత్సరం రవాణా శాఖలో మైనింగ్ లేకుండా కొన్ని వేల బండ్లు వదిలిపెట్టారు. దీనికి కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఎగనామం పెట్టారు. దీనిమీద ఏ ఒక్కరు ఎంక్వయిరీ చేయలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అవినీతికి ఆదర్శంగా పనిచేసిన రవాణా శాఖ మీద డబ్బులు చేతులు మారుతుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. గత గవర్నమెంటు చేసింది ఏమీ లేదు, కనీసం ఈ గవర్నమెంట్ చేస్తున్నది ఏమీ లేదు. ఇక్కడ ఒక విషయం గమనించాలి. చెక్పోస్టులకు ఎం వి ఐ/ఏ ఎం వి ఐ పోస్టులు ప్రభుత్వం సాంక్షన్ చేసిన పోస్టులు ఎన్ని, జిల్లాల వారీగా సాంక్షన్ చేసిన పోస్టులు ఎన్ని ఉన్నవి ఆఫీసులలో ప్రస్తుతం పనిచేస్తున్న ఇన్స్పెక్టర్లు ఎంత మంది. ఇవి చూసుకోకుండా చెక్పోస్ట్ డ్యూటీలకు మాత్రమే పరిమితమై ఒక్కొక్క ఇన్స్పెక్టర్ లక్షల్లో వెచ్చించి పోవలసిన అవసరం లేదు. అనగా ఎన్ఫోర్స్మెంటు అధికారులు ఫిట్నెస్ లేని బండ్ల మీద కన్నా చెక్ పోస్ట్ కలెక్షన్లకే ఆశపడి కింది నుంచి పై స్థాయి వరకు పైరవీలు చేసి పోస్టింగులు పొందుతున్న విషయం వాస్తవం కాదా అని బాధితులు ప్రశ్నించారు. రవాణా శాఖలోని అవినీతిపై కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఒక రవాణా శాఖ కార్యాలయంలో క్లర్కు లేక పోయినా ఇన్స్పెక్టర్ కి అన్ని రకాల పాస్వర్డ్ ఇచ్చి ఆఫీసులో రన్ చేస్తున్న మాట వాస్తవం కాదా. ఉదాహరణకు కోదాడ ఆఫీసులో ఒక క్లర్కు లేకుండా కార్యాలయం నడవడం చర్చనీయాంశంగా మారింది.

### కవితను స్వాగతించేందుకు

# 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...


పడింది. ఇప్పుడు విచారణ జరుగుతూండటం సీబీఐ, ఈడీ కూడా బెయిల్ విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం లేదని భావిస్తున్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలంగా కవిత జైల్లో ఉన్నారు. సీబీఐ చార్జిషీట్లు కూడా నమోదు చేసింది. దర్యాప్తుకూడా పూర్తయిందని తెలిపింది. ఈ క్రమంలో బెయిల్ అవకాశాలు మెరుగు పడినట్లుగా బీఆర్ఎస్ న్యాయవిభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో వైపు రాజకీయ పరమైన కారణాలు కూడా కవితకు బెయిల్ దక్కడానికి కారణం కాబోతున్నాయని కొంతకాలంగా ప్రచారం గుప్పుమంటోంది. కానీ అలాంటి ప్రచారం కోర్టుల్ని అవమానించడమేనని జేపీ నేత బండి సంజయ్ ఘాటుగా తిప్పికొడుతున్నారు. కవితకు బెయిల్ వస్తే తర్వాత తెలంగాణలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారే అవకాశం ఉంది. కేసీఆర్ చాలా కాలంగా బయట కనిపించడం లేదు. ఆయన పూర్తిగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇటీవలి కాలంలో పార్టీ నేతల్నీ కూడా కలవడం లేదు. కవిత జైల్లో మగ్గి పోతుండటం వల్లనే ఆయన మానసిక వేదనకు గురవతున్నారని కకవిత విడుదల్కెన తర్వాత కేసీఆర్ రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కవితకు మంగళవారం బెయిల్ లభిస్తే తీహార్ జైలు నుంచి ఆమెకు పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికే అవకాశం ఉంది. తర్వాత కవిత రాజకీయ భవిష్యత్ పై ఆమె నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.



# నాపై బుల్లెట్ల వర్షం కురిపించండి

మొదటి పేజీ తరువాయి...

స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని అక్బరుద్దీన్ సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇతరులు కబ్జా చేసిన భూముల గురించి ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. సీఎం రేవంత్.. వీరికు దమ్ముంటే ఆ నిర్మాణాలు కూల్చివేయాలని ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నారు. పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని అడిగారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ పార్టీ సఖ్యంగా ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్ చేశారు. మహేశ్వర రెడ్డి కామెంట్ చేశారో లేదో.. ఆ వెంటనే అక్బరుద్దీన్ ఓవైసీ స్పందించారు. దయచేసి ఆ స్కూల్ కూల్చొద్దు అని కోరారు. పేద విద్యార్థుల ఆ పాఠశాల వరం లాంటిదని కోరారు. కొందరు కావాలనే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ వైరంతో తాము నిర్మించిన స్కూల్ కూల్చాలని కోరడం సరికాదు. వేలాది మంది విద్యాబుద్ధులు నేర్చుకునే స్కూల్ నేలమట్టం అయితే వారి బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని అభిప్రాయపడ్డారు. కావాలంటే నన్ను టారగెట్ చేయండి.. అవసరమైతే బుల్లెట్ల వర్షం కురిపించాలని అక్బరుద్దీన్ కోరారు. కొందరు మాపై కక్షగట్టి మరి నోటీసులు ఇస్తున్నారు. మా విద్యా సంస్థలను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ కూల్చినా కుతుబ్‌మినార్ కంటే ఎత్తైన భవనాలు నిర్మిస్తాం. 40 వేల మంది విద్యార్థులకు ఉచితవిద్య అందజేస్తున్నాం. నాపై కక్ష ఉంటే నన్ను కాల్చండి.. నాపై దాడులు చేయండి. నేను చేస్తున్న మంచి కార్యక్రమాలను మాత్రం అడ్డుకోవద్దు అని' అక్బరుద్దీన్ ఓవైసీ సూచించారు.తాజాగా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. రాయదుర్గం సర్వే నంబర్ 3, 4, 5, 72లోని ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా కట్టిన భవనాలను కూల్చివేస్తున్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చర్యలు చేపట్టారంటూ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ ఆందోళనకు దిగారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అధికారుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కూల్చివేతల పర్వం సాగుతోంది.



# గీత బోధనలతో ప్రభావితమైన మానవాళి

**కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం, విపక్ష నేతలు**

**హైదరాబాద్ ఆగస్ట్ 26(నిఘా న్యూస్)** గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్. రాష్ట్ర ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని వారు ఆకాంక్షించారు. ఇందుకు సంబంధించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాష్ట్ర ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. మానవ జీవితంలో 'గీత' బోధనలు ప్రభావశీలమైనవి. మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటాడు. ఆ శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని ప్రార్థిస్తున్నా అని రేవంత్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హార్దిక శుభాకాంక్షలని కేసీఆర్ పోస్ట్ చేశారు. వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్. దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్. సమస్త లోక రక్షకుడు యశోదానందనుడు, ధర్మాన్ని స్థాపించి, అధర్మాన్ని, అన్యాయాన్ని అంతం చేసిన పవిత్ర జగద్గురువు అవతార మూర్తి జన్మాష్టమి పర్వదినం. శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ పేర్కొన్నారు. వీరితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన ప్రముఖులంతా సోషల్ విరీడియా వేదికగా కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

# అన్నా క్యాంటీన్లు కొత్త బస్సులు ప్రారంభించిన మంత్రి





**శ్రీకాకుళం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి, కోటబొమ్మాళిలలో సోమవారం మధ్యాహ్నం ఆయన అన్నా క్యాంటీన్లను ప్రారంభించారు. టెక్కలిలో ఆర్టీసీ కొనుగోలు చేసిన మూడు కొత్త బస్సులను జండా ఊపి ప్రారంభించారు.అన్నా క్యాంటీన్ లో స్వయంగా ఆయన వడ్డించారు. ప్రారంభించిన ఆర్టీసీ బస్సులలో కొద్ది దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర బృందం అధ్యయనం చేసిందని త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. పేదవాడి కడుపు నింపే అన్నా క్యాంటీన్ లను శ్రీ కృష్ణాష్టమి రోజు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోటబొమ్మాళిలో ప్రతిరోజూ 400 మందికి, టెక్కలిలో 300 మందికి సరిపడేలా రూ.5 కే మధ్యాహ్న భోజన సదుపాయాన్ని అందజేస్తున్నామన్నారు. ముందు ముందు అల్పాహారం, రాత్రి భోజనాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం 13 లక్షల కోట్లు అప్పులు చేసిందని,ప్రస్తుతం ఆదాయం కనిపించే పరిస్థితి లేదని,అయినా ఇచ్చిన మాట తప్పకుండా హామీలన్నీ అమలు చేస్తామని అన్నారు.ఇప్పటికే పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల ప్రారంభం జరిగాయన్నారు. జిల్లాలో బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని, దళారులను ఎవరూ ఆశ్రయించవద్దని,అందరికీన్యాయంచేస్తామనిస్పష్టంచేశారు. నియోజకవర్గంలో తాను ఒక పూట ప్రజల నుంచి వినతులు స్వీకరించడానికి, మరో పూట క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించేందుకు నిర్ణయించుకున్నానని, ప్రతి వీధి తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# కూలీలకు ఆర్థిక సహాయం.. బీమా పథకాలను అమలు చేయండి

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**హన్మకొండ, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయ,భీమా పథకాలను వెంటనే అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్‌లో కూలీలకు భీమా, ఆర్థిక సహాయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేంటనే ప్రారంభించాలని డిబిఎఫ్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిపెస్టోలో భూమి లేని రైతులకు, కూలీలకు రైతు భీమా పథకాన్ని కూలీలకు అమలు చేస్తామని ఇచ్చిన హామీని వేంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయ పథకానికి బడ్జెట్లలో నిధులు కేటాయించినప్పటికి




పథకం అమలులో కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి మేకల అనిత, బౌతు రాధ, నాయకులు బట్టి చెన్నయ్య, మచ్చ దేవేందర్, రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో జనసేన జెండా ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా సోమవారం తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీలో జనసేన జెండాను ఆవిష్కరించారు. సార్వత్రిక ఎన్నికలు అనంతరం రాష్ట్రంలోనే మొట్ట మొదటి జనసేన జెండా ఆవిష్కరణ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించడం జరిగింది. తొట్టంబేడు మండల అధ్యక్షుడు పేట చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో వందలమంది జనసైనికులు, గ్రామస్థుల నడుమ జనసేన జెండా ఆవిష్కరణ వైభవం గా నిర్వహించి, జై జనసేన, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలతో గ్రామం మొత్తం హోరెత్తింది. ఈ సందర్భంగా వినుత కోట మాట్లాడుతూ ఎన్నికల అనంతరం మొదటగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జెండా ఆవిష్కరణ చెయ్యడం మిగిలిన నియోజకవర్గాల వారికి స్ఫూర్తిగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ జనసేన జెండా ఆవిష్కరిస్తామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషిని గ్రామంలోని ప్రజలు, మహిళలు అభినందించి, సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం



అనంతరం గ్రామస్థులకు అన్నదానం నిర్వహించారు.

# అనంతపురంలో ఫిట్ ఇండియా ప్రారంభం



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ ఏర్పాట్లు

**అనంతపురం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఆగస్టు నెల 29వ తేదీన నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చర్చ్ స్కూల్ క్రీడా మైదానం నందు. ఫిట్ ఇండియా ప్రతిజ్ఞను క్రీడాకారులతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి, డీఎస్డీవో,షేక్ షఫీ, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ డిస్ట్రిక్ట్ కోచ్ లు కలిసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి.ఎస్.డి.ఓ షేక్ షఫీ మాట్లాడుతూ శాఫ్ ఎం.డి ఆదేశాల మేరకు ఆగస్టు 29వ తేదీ జాతీయ క్రీడా ఉత్సవం పురస్కరించుకొని జిల్లాలోని ప్రతి స్కూలు నందు, ప్రతి కళాశాల నందు 30 నిమిషాలు ఫిట్నెస్ ప్రోగ్రాం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. చురుకైన ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించుకోవడానికి, నా ఫిట్‌నెస్ ఆరోగ్యం కోసం ప్రతిరోజూ 30 నిమిషాలు కేటాయిస్తాను. నా కుటుంబ సభ్యులు, స్నేహితులు పొరుగువారిని ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను. ఫిట్ ఇండియా మొబైల్ యాప్‌లో ఫిట్‌నెస్ అసెస్మెంట్ పరీక్షను క్రమం తప్పకుండా అనుసరిస్తానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి షేక్ షఫీ, అనంతరం జిల్లా కోచ్ లు, చర్చి స్కూల్ పి.టి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభయ కృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు





**ధర్మపురి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామం లో శ్రీ అభయ కృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ శ్రీ బ్రహ్మాచారి ఆధ్వర్యంలో శ్రీ అభయ కృష్ణ ఆలయంలో పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి భక్తిశ్రద్ధలతో వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు శ్రీకృష్ణ,గోపికల అలంకరణలు ఆకట్టుకున్నాయి. ఆలయం ఆవరణలో చిన్నారులతో ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు. పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన చిన్నారులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పత్తిపాక బద్దం అజయ్ పాల్ రెడ్డి, మాజి సర్పంచ్ సురకంటి శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ బద్దం గంగారెడ్డి, గుండ రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,బద్దం మహిపాల్ రెడ్డి, బద్దం మధుసూదన్ రెడ్డి,ప్రశాంత్,బత్తిని కనకయ్య, అరుకొంతం స్వామిరెడ్డి, స్వర్గం భూమేష్, గద్దె తిరుపతి, కుంటాల నరసయ్య భక్తులు పాల్గొన్నారు.

# ఆది బసవేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు





**నారాయణఖేడ్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** శ్రావణ సోమవారం పురస్కరించుకొని బాన్సువాడ నియోజకవర్గం లోని బొర్లెం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన ఆది బసవేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి సద్గురు సోమయప్ప మహారాజ్ బిచ్కుందని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు బోర్లెం గ్రామ ఎంపిటిసి శ్రావణి రెడ్డి, బోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,దిగంబర్ రెడ్డి మాజీ సర్పంచ్,దీపక్ రెడ్డి యువ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో నాగేష్ షేట్కార్ పూజలు



**నారాయణఖేడ్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని శ్రీ రాధాకృష్ణ మందిర్ లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భూమన్న కళ్యాణ్ అశోక్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 26 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం నందు సురేందర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రజలకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబాశివా రెడ్డి సురేందర్ కుమార్ యాదవ్ సుబ్బు శివ కుమార్ యాదవ్ వెంకట్ రామరావు ఓంకార్ వెంకట్ రావు యాదవ్ మహేశ్వర్ రెడ్డి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో కృష్ణాష్టమి వేడుకలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న సప్త గోకులంలో శ్రీకృష్ణ భగవానునికి వేద పండితులతో పుష్పాలతో పూజలు చేసి హారతి సమర్పించారు. గోవులకు పసుపుతో కుంకుమతో పుష్పాలతో పూజలు చేసి గోపూజ నిర్వహించారు దేవస్థాన వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్.వి ఎస్.ఎన్ మూర్తి డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,గోశాల ఇన్చార్జ్ ధనపాల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాకాలలో కృష్ణాష్టమి వేడుకలు



**పాకాల, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాలలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ మందిరంలో పూజలు, వేడుకలు భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. అభిషేకానంతరం శ్రీకృష్ణ ప్రసాదం భక్తులందరికీ అందజేశారు.శ్రీకృష్ణాష్టమి జన్మదిన సందర్భంగా తిరుపతి ఇస్కాన్ టెంపుల్ వారికి పాకాల ఉన్న శ్రీకృష్ణుని గుడి బిల్డింగ్ ని భవన యజమానులు బల్ల రెడ్డమ్మ చౌదరి ఇస్తున్నట్లు ప్రకటించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మహర్షి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గోపికలుగా, శ్రీకృష్ణుడి వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్టికొట్టడం, కోలాటం, నృత్యాలతో అలరించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉత్సాహంగా తిలకించారు.

*-ముస్తాబాద్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):*

# తోటి మిత్రునికి 21 వేల సాయం



**ముస్తాబాద్, ఆగస్ట్ 26 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన ఎండి రంజాన్ వారి తండ్రి ఇటీవల చనిపోవడం జరిగింది. ఈ సంఘటన నుండి తేరుకోకముందే రంజాన్ భార్య,తల్లి ఇద్దరు కూడా ఆనారోగ్యంతో బాధ పడుతున్నారు. మనోవేదనలో ఉన్న రంజాన్ 2001-02 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి మిత్రులు విషయం తెలియగానే రంజాన్ కు అండగా నిలిచారు. మిత్రులందరు కలిసి ఎవరికి తోచినంత వారు 27.800 రూపాయలు ఆర్థిక సాయాన్ని రంజాన్ కు అందించి ధైర్యం చెప్పారు. తోటి మిత్రులు సహాయం అందించడంతో పలువురు అభినందించారు. మా మిత్రులలో ఎవరికి ఏ ఆపద కలిగినా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాలకిషన్, భానుచందర్, నవీన్, శ్రీనివాస్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కూర్మ గ్రామ అభివృద్ధికి 50 వేల విరాళం

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు



**శ్రీకాకుళం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం కిట్టాలపాడు గ్రామానికి సమీపంలో గల కూర్మ వైదిక గ్రామం నందు ఇస్కాన్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కూర్మ గ్రామ అభివృద్ధికి 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొబైల్ నెట్వర్క్,శబ్ద కాలుష్యం లేని వాతావరణం,రెండు వందల సంవత్సరాల క్రితం నాటి సాంప్రదాయాలను ఇప్పటికీ ఆచరించే,ఈ కూర్మ గ్రామం చూస్తే ఆనందంగా ఉందని తెలిపారు.

# కాన్సస్ సిటీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (నిఘు న్యూస్):** అమెరికా కాన్సస్ సిటీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హరినాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని కృష్ణుడు, గోపికల వేషాధారణలో ఆటపాటలతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ కళావతి విలియన్ అలానా ఆరావ్, అర్జున్ కుశాల్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అలరించిన కృష్ణ లీల నృత్య ప్రదర్శన




**ఉప్పల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ శిల్పారామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కామాక్షి కళాక్షేత్రం గురువులు కుమారి శివాని భాగవతుల శిష్య బృందం కూచిపూడి కృష్ణ లీల-నృత్య మాల ప్రదర్శన ఆద్యంతం అలరించింది. బ్రహ్మాంజలి, వినాయక కౌతం, మహా గణపతిమ్, తాండవ నృత్యకారి, నారాయణీయం, శృంగార లహరి, నారాయణీయం, ముద్దుగారే యశోద, మండూక శబ్దం, హిందోళం తిల్లాన అంశాలను తన్వి, నిత్య, ధృతి, సమన్విత, శ్రీనిక, శ్రీవిద్య, వినూత్న, అభిజ్ఞ, నైనా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# పైడి భీమవరంలో.. హైడ్రాలిక్ ఫోమ్ ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలి

**శ్రీకాకుళం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతంలో హైడ్రాలిక్ ఫోమ్ ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలని,పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్ చేసారు.శ్రీకాకుళం ఇందిరా నగర్ కాలనీ జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల యాజమాన్యాలు సరైన భద్రతా చర్యలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తరచూ ప్రమాదాలు జరగడం, కార్మికులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతంలో అరబిందో పరిశ్రమలో జరిగిన ప్రమాదాల్లో 8 మంది,ఏపీటోరియా పరిశ్రమలో విద్యుత్ షాక్ తో ఒక కార్మికుడు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సరాకా పరిశ్రమలో ఒకరు,శ్రేయస్ లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు,రెడ్డీస్ లాబరేటరీలో ఒకరు మృతి చెందారని, కొంతమంది గాయపడ్డారని గుర్తు చేశారు. నాగార్జున అగ్రికం పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో విశాఖపట్నం నుంచి హైడ్రాలిక్ ఫోమ్ ఫైర్ ఇంజన్ తెప్పించి అదుపు చేయాల్సి వచ్చిందని,చుట్టుపక్కల పది కిలోమీటర్ల పరిధిలో గ్రామాలను ఖాళీ చేయించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాలో భారీ మధ్య తరహా కెమికల్ పరిశ్రమలు ఉన్న నేపథ్యంలో అగ్ని ప్రమాదం జరిగితే మన దగ్గర ఉన్న ఫైర్ ఇంజన్లతో అదుపు చేయడం సాధ్యం కాదని హైడ్రాలిక్ ఫోమ్ ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేస్తామని జిల్లా యంత్రాంగం ప్రకటించిందని గుర్తు చేశారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో యాజమాన్యాల ఇష్టారాజ్యంగా కంపెనీలు నడుపు కోవడానికి కేంద్ర,రాష్ట్ర



ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడంతో యాజమాన్యాలు కార్మికుల భద్రతను గాలికి వదిలేసాయని అన్నారు.జిల్లాలో పారిశ్రామిక ప్రమాదాల నివారణకు నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ వేయాలని ఈ కమిటీలో కార్మిక సంఘాల నాయకులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ప్రతి 3 నెలలకు ఒకసారి పరిశ్రమలను ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. 6నెలలకు ఒకసారి ఫార్మా ఇతర పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ హెల్మెట్, షూస్, ఫైర్ కోట్స్, ఫేస్ షీల్డ్,హార్డ్ టోపీలు, గ్లౌజులు,ఇయర్ ప్లగ్లు, రెస్పిరేటర్లు, ఫాల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్ తదితర భద్రతా పరికరాలు యాజమాన్యాలు అందజేసే విధంగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, జిల్లా కార్యదర్శులు అల్లు.మహాలక్ష్మి, ఎన్.వి.రమణ, ఎన్.గణపతి, హెచ్.ఈశ్వరరావు, బి.ఉత్తర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలు

- నకిలీ వైద్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల మాయాజాలం
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్



**కరీంనగర్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ కుంభకోణానికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బ్రాహ్మణపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద ప్రజలు వైద్యం కోసం ఉపయోగించే సీఎం రిలీఫ్ ఫండ్ లో కూడా కొన్ని ఆసుపత్రులు అవినీతి, అక్రమార్గాలకు పాల్పడడం సిగ్గుచేటైన చర్య అని ఇలాంటి ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని బాధ్యులైన వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి శిక్షించాలని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు రోగులకు చికిత్స అందించకుండానే నకిలీ బిల్లులతో సిఎంఆర్ఎఫ్ నిధులుకొట్టేస్తు మోసాలకు పాల్పడుతున్నారని ప్రజల సొమ్మును లూటీ చేస్తున్న ఈ ఆసుపత్రులపై, ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. పేదల ప్రజల డబ్బులతో ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వహిస్తున్న అక్రమ దందాను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని యుగంధర్ కోరారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**లోకేశ్వరం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో దేవాలయాలతో పాటు అంగ న్వాడి కేంద్రాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలతో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులను చిన్ని కృష్ణుని, గోపికల వేషధార ణలో అందంగా ముస్తాబు చేసి అలంకరించారు. చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టిని కొట్టే కార్యక్రమాలను నిర్వ హించారు. చిన్నారులకు అటుకులు, కొబ్బరి చెగో డీలు, లడ్డూలను పంపిణీ చేశారు. చిన్ని కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో ఉన్న తమ చిన్నారులను చూసి తల్లిదండ్రులు మురిసి పోయారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఘట్ కేసర్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** హిందువులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘట్ కేసర్ పట్టణం లోని హోలీ ఫేయిత్ గ్రామర్ హై స్కూల్, ఎన్ ఎఫ్ సీ నగర్ లోని స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల లోని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో పోటీ పడ్డారు. విద్యార్థి దశలోనే మహాభారతం, భాగవతం, రామాయణం వంటి చరిత్రలు వాటి ప్రాధాన్యతను వేషధారణతో ప్రదర్శించడం వల్ల భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ వేశాధారణ తోపాటు ఉత్తమంగా ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అయన అభినందించి బహుమతులను అందజేశారు.

సెప్టెంబరు 1న..

# సంగారెడ్డిలో బాంసెఫ్ రాష్ట్ర మహాసభ

### బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య



**వరంగల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** సెప్టెంబరు 1న సంగారెడ్డి అంబేద్కర్ భవన్ లో బాంసెఫ్ తెలంగాణ రాష్ట్ర 11వ మహసభలు నిర్వహిస్తున్నామని బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య తెలిపారు. సోమవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద మహసభల పొస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఈ మహసభలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా బాంసెఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.అర్.ఓహెూల్ హాజరవుతారని తెలిపారు. ఒబిసి కులగణన చెయకపోవడం రాజ్యాంగ విరుద్దమన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని ఎన్నికలలో ప్రజలు కట్టడి చెసి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఓబిసిల కులాధిరిత జనగణన చేయక పోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికారాలను ఉల్లంఘించడమే నన్నారు. ఈ మహాసభలో ఈవిఎం లను నిషేధించి బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు జరపాలని, బిసి జన గణన,ప్రవేటికరణ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తామని చెన్నయ్య తెలిపారు. ఈ మహసభలను బహుజన మూల వాసులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డిబిఎఫ్ జాతీయ కార్యద్శి పి.శంకర్ మాట్లడుతూ ఇటివల రాష్ట్రంలో ఎస్సీఎస్టీల పై లాకప్ హింస పెరిగిపొతున్నాయన్నారు. లాకప్ హింస కు పాల్పపడుతున్న పొలీసులపై ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు మధుపాక ఎల్లయ్య, ఓబిసి రైల్వే ఎంప్లాయిస్ సంతోష్,విసికే రాష్ట్ర నాయకులు మచ్చ దేవేందర్, డిబిఎఫ్ నాయకులు బొర్ర సంపూర్ణ, మేకల అనిత,బౌతు రాధ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ కు హైడ్రా వస్తె శుభ పరిణామం

- హైడ్రా కోసం ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు
- షాద్ నగర్ కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపాక



**షాద్ నగర్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** అక్రమ నిర్మాణాలను కొల్లగొడుతూ నీటి వనరుల కోసం భవిష్యత్తు తరాలకై కాపాడుతున్న తీరు సమంజసమేనని మన షాద్ నగర్ కు కూడా హైడ్రా వస్టే బాగుంటుందని తమ ఆలోచన విధానం కూడా అదేనని ఈ విషయంలో హైడ్రా కోసం ప్రయత్నిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పినపక ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.సోమవారం ఎమ్మెల్యే శంకర్ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. షాద్ నగర్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, పాటు కాలువలు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పట్టణంలో కూడా రోడ్లు కుంటలు, స్మశానాలు, పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే శంకర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పినపాక ప్రభాకర్ స్పష్టం చేశారు.

# అభి సాయిదత్త ఆశ్రమానికి నిత్యావసర సరుకులు



### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ స్వరూప రెడ్డి కాలనీలోని అభి సాయి దత్త ట్రస్ట్ అనాధాశ్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని ఉన్న పిల్లలకు ఆడు కోవడానికి క్రికెట్ కిట్ ను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆశ్రమం పిల్లలకు అన్నదానం నిర్వహించి దాదాపు పదివేల విలువచేసే నిత్యవసర సరుకులను ఆశ్రమానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్ ఆకుల మహేందర్, చింతల నరసింహారెడ్డి ప్రతాప్ రెడ్డి, టంటం వీరేష్, ఐలేష్ అంజయ్య, నిరంజన్ ,సుక్క కిరణ్, శీను, రంగ భాస్కర్, రామ్ రెడ్డి పెంజర్ల సాయి రెడ్డి, గంధం సంపత్, సల్ల సందీప్ రెడ్డి,పంగ యాదగిరి రెడ్డి, నవీన్ గౌడ్, పోల్కం దుర్గాప్రసాద్, చిలుగూరి శ్రీకాంత్ రేకల శీను, జిన్నా నరసింహ, భాష, వెంక రెడ్డి టిఆర్ఎస్ ముఖ్య నాయకులు స్వరూప రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డలో కృష్ణాష్టమి వేడుకలు



**ఉప్పల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఉప్పల్ లోని బీరప్ప గడ్డ చిన్నారులు నిర్వహించిన వేడుకలకు నేర్ధం బాలయ్య నేర్ధం భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఏ విషయంలోనైనా స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపాకటాక్షం అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మానవ జీవితంలో 'గీత' బోధనలు ప్రభావశీలమైనవని, ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటారని పేర్కొన్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు షాహిద్, బన్నీ, తనీష్ సిద్దిక్ భాష, తేజ, శ్రవణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్, 26 ఆగస్ట్ (నిఘా న్యూస్):** సూరారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనం గా నిర్వహించారు. చిన్ని కృష్ణుల వేషంలో గోపికల వేషంలో చిన్నారులు సందడి చేశారు. బుడిబుడి అడుగుల తో కోలాటాలతో ఆట పాటలతో చిన్నారులు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సూరారం ఎస్సై వెంకటేశం పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం. వై. రాజేష్ కుమార్ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఎం అరుణ టీచర్స్ అభినందించారు.

# వానాకాలం జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యం

### శిశు వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి

**తాండూరు, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** వర్షాకాలం కొనసాగుతుంది కావున. వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించకపోతే అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి స్పష్టంగా వివరించారు. వానాకాలంలో వైరస్ జ్వరాలతో పాటు, దోమ కాటు వలన తదితర వ్యాధులు సంక్రమిస్తాయనే విషయాన్ని గుర్తు చేశారు. దీనికి తోడు కలుషిత ఆహారం తీసుకోవడం, కలుషిత నీరు త్రాగడం సైతం వ్యాధులు సంక్రమించడానికి ఒక భాగమని వివరించారు. వైరస్ వ్యాప్తి వలన వ్యాధుల బారిన పడడం, దీనికి తోడు కీటక జనిత దోమ కాటు వలన, సామాజిక సంక్రమణ వలన రోగాలు సంక్రమిస్తాయని కారణాలు తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే ముందస్తుగానే రోగాలు రాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించడం అలవాటు చేసుకోవడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. ఈ సందర్భంగా వారు వర్షాకాలంలో ఆరోగ్యం విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా శ్రద్ధ వహించాలన్నారు. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వాడుతూ, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా, సుమతుల్యంగ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు జీవన మనుగడలో భాగంగా కొంత సమయం వ్యాయామం చేయాలని, వ్యాయామం అనేది నిత్యజీవితంలో ఒక భాగం కావాలని స్పష్టంగా వివరించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని వెల్లడించారు. దోమల నివారణలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ యంత్రంతో దోమల నివారణ మందు స్ప్రే చేయించడం చేయాలన్నారు. సంబంధిత అధికారులు నీటి కుంటల లో గంబూసియ చేపలను వదలాలన్నారు. హెూటల్స్ నిర్వహించే యజమానులు హెూటల్ కు వచ్చే ప్రజలకు శుద్ధినిరు, వేడి చేసిన గోరు వెచ్చని త్రాగునీరు అందించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. వేడివేడి భోజనమే అందించాలని సూచించారు. వేడి నీటితో వంట పాత్రలను శుభ్రం చేయడం ఉత్తమం అన్నారు. కూరగాయలను ఉప్పు నీళ్లలో శుభ్రం చేయాలని సూచించారు. వంట కార్మికులకు, హెూటల్లో పనిచేసే కార్మికులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ప్రజలు సైతం పరిశుభ్రత ఉన్న హెూటల్ ను



ఎంపిక చేసుకుని భోజనం భుజించాలని పునరుద్ఘటించారు. పైన సూచించిన ఆరోగ్య అంశాలను పాటించినప్పటికీ జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు, కడుపులో నొప్పి తదితర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. పైన సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే నీరసం అవడం, మూర్ఛ పోవడం వంటివి జరుగుతాయని గుర్తు చేశారు. ఆసుపత్రులలో పడకలు అందుబాటులో ఉంచాలన్నారు. సంబంధిత డాక్టర్లు రోగికి అవసరాన్ని బట్టి నాణ్యత ప్రమాణాలతో కూడిన సెలైన్లను ఎక్కించడంతో పాటు జ్వర పీడితులకు అవసరమగు సాధారణ మాత్రలు, ఔషధాలు, యాంటీబయాటిక్ మాత్రలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. సమిష్టి కృషితోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. అదేవిధంగా దోమల నివారణకు సమాజం సైతం బాధ్యత వహించడం విస్మరించకూడదని గుర్తు చేశారు. అందరి కృషితోనే దోమల నివారణ సాధ్యమవుతుందని వెల్లడించారు.




కోటాను కోట్ల ప్రజల ఆరాధ్య దేవుడు శ్రీకృషుడి జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్, బోడుప్పల్ తదితర ప్రాంతాలలో చిన్నారులు రాధ-కృష్ణుడిల వేషాదారణలతో అలరించారు. చిన్నారుల వేషధారణ చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.
*-హైదరాబాద్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):*

## కోస్గి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన లింగయ్య



**నారాయణపేట, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్ లింగయ్య సోమవారం కోస్గి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీసు సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి.మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ దస్రు నాయక్, ఎస్సై బాల వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాలతో.. రోడ్లను మూసి వేయవద్దు

### ఉప్పల్ సిఐ.ఎన్.ఎలక్షన్ రెడ్డి




**ఉప్పల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇన్ ఎలక్షన్ రెడ్డి కోరారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 తేదీ వరకు https://www.tspolice.gov.in దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి మండపనిర్వాకులు పోలీస్ పర్మిషన్ కోసం కరెంట్ కనెక్షన్ కోసం డిడి తీసుకోవాలని, మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయవద్దని,కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీజే లకు అనుమతి లేదని, రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలని, సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామ నివాసి అయిన పన్నాల నర్సిరెడ్డి తండ్రి మల్లారెడ్డి మోకాళ్ళ అపరేషన్ కోసం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి లక్ష రూపాయల ఎల్ఓసీ చెక్ ను నర్సిరెడ్డికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిడి సత్తి రెడ్డి ముద్దసాని జయసింహా రెడ్డి కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు పబ్బు ఎల్లయ్య మాజీ అధ్యక్షులు జడిగే వెంకన్న కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు గుండేపురి సత్యం గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**మేడ్చల్, ఆగస్ట్ 25 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన జి.నరేష్ కు 12 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి ఆర్ యస్,నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ముప్సిపాలిటీ బి ఆర్ ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మండల రవి కుమార్, 2వ వార్డ్ అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యలను నిందించడం తగదు

### రాజకీయ నేతలకు “ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఆగస్ట్ 26 (నిఘా న్యూస్):** కొంతమంది నేతలు చెరువుల ఆక్రమణదారులకు వత్తాసు పలికేలా హైడ్రా చర్యలను తప్పుపట్టడం సమర్ధనీయం కాదని, అవసరం అయితే “హైడ్రా” కు మరింత చట్టబద్ద హక్కులు దక్కేలా కృషి చేయాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేసింది. దశబ్దాలుగా వేల చెరువులు అన్యాక్రాంతం, ఆక్రమణలు జరిగి హైదరాబాద్ మహానగరం చినుకు పడితే వరద బీభత్సాలు జరుగుతున్న వైనం నాయకులు మరిచి పోవడం హాస్యాస్పదమన్నారు. నగర వరద భయాన్ని నిలువరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన “హైడ్రా” ను నిందించడం వారి పర్యావరణ అవగాహన లోపానికి నిదర్శనమని కౌన్సిల్ ఆరోపించింది. ఈ మేరకు కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య జూబ్లీహిల్స్ లోటస్ పాండ్ చెరువును పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యంగా నైనా తెలంగాణ ప్రభుత్వం దశబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు అసలు కారణం చెరువుల ఆక్రమణ అన్న వాస్తవం గుర్తించి రేవంత్ రెడ్డి సర్కార్ సమర్ధ ఐపీయస్ అధికారిగా పేరున్న ఆవుల వెంకట రంగనాధ్ ను హైడ్రా కు కమీషనర్ గా నియమించి చెరువుల ఆక్రమణలు కూల్చివేయడం సమర్ధనీయమే అయినా హైడ్రా పై కొన్ని పార్టీలు స్వలాభం కోసం నిందలు వేయడం తగదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా విస్తరించాల్సిన ఒక అద్భుత వ్యవస్థ హైడ్రా అని కౌన్సిల్ నాయకులు పేర్కొన్నారు. నిన్నటి వరకు జనాన్ని ఆకట్టుకునేందుకు, మభ్యపెట్టేందుకు “స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ హైదరాబాద్ ” లాంటి పదాలను ఉచ్చరించిన నేతలు- వారి ప్రభుత్వాలు పర్యావరణ స్వచ్ఛతను కాపాడే హైడ్రా కార్యకలాపాలను అడ్డుకొనేలా మాట్లాడటాన్ని కౌన్సిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా రూపకల్పన తో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేసి అద్భుత నేతగా పేరు దక్కించుకున్నారని కొనియాడారు. అంతేగాక హైడ్రా కు మరిన్ని అధికారాలతో స్వయంప్రతి పత్తి కల్పించాలని కౌన్సిల్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. చెరువుల భూ ఆక్రమణ దారులకు వత్తాసు పలికి సామాజిక నైతికత కోల్పోవద్దని, నిజంగా కూల్చివేతల్లో పొరపాటు జరిగితే రెండింతలు నష్టపరిహారం ప్రభుత్వాలను కోరాలే గాని హైడ్రా పై నిందలు వేసి ఆక్రమణదారులను కాపాడే ప్రయత్నం చేస్తే భావితరం క్షమించదని వారు పేర్కొన్నారు.

## యువభారత్ ఆధ్వర్యంలో.. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




### హాజరైన పార్లమెంటు సభ్యులు ఈటల

**మేడిపల్లి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్.కె.యువభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి విస్తృతంగా ఆధ్యాత్మిక సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరము కూడా సోమవారం అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, సామాజిక సామరసత వేదిక జాతీయ కన్వీనర్ అప్పల ప్రసాద్ విచ్చేశారు. ముందుగా గోమాత హారతితో ప్రారంభమై, చిన్నారులు కృష్ణ, గోపిక వేష ధారణలు, పాటలు నృత్యాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు, భగవద్గీత ప్రసంగం, కృష్ణ తత్వంపై ఉపన్యాసాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్టాధితులు మాజీ మంత్రి బిజెపి సీనియర్ నాయకులు సి.కృష్ణ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ మహేష్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిత్తరంజన్ రెడ్డి, పిఎంసి బి జె పి అధ్యక్షుడు అనిల్ రెడ్డి, వివిధ కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో భగవద్గీత పుస్తకాల పంపిణీ



**ధర్మపురి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ శీలం లక్ష్మణ్ మరియు పోలీసు సిబ్బందికి భగవద్గీత పుస్తకాలు అందజేశారు. సనాతన ధర్మ ప్రచార సమితి ప్రచార కార్యదర్శి ఇప్పలపల్లి సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భగవద్గీతని ఇంటింటికి ,ప్రతి వ్యక్తికి చేరవేసే లక్ష్యంతో సోమవారం భగవద్గీతలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విశ్వ గురువైన శ్రీకృష్ణ పరమాత్మ ప్రబోధించిన భగవద్గీత మనషికి కర్మ భక్తి జ్ఞాన మార్గాలను బోధిస్తుంది. నేటి ఈ సమాజంలో శాంతిభద్రతలు నెలకొని ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి. అంటే ధర్మము మాత్రమే మార్గము.ఆ ధర్మాన్ని బోధిస్తున్న విశ్వ గ్రంథం భగవద్గీత ప్రతి ఇంట్లో పారాయణం జరగాలి. అందుకోసం సనాతన ధర్మ ప్రచార సమితి భగవద్గీత ప్రచారాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని భక్తులందరూ కృష్ణుని జ్ఞానబోధ అయిన భగవద్గీతను చదవాలని అందరూ సుఖశాంతులతో ఉండాలని సనాతన ధర్మ ప్రచార సమితిప్రచార కార్యదర్శి ఇప్పలపల్లి సురేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలలో వాలంటీర్లు తప్పనిసరి



**పాలకుర్తి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడు మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి. గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటర్లు పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలి. మండపాలను గాలి, వానకు కూలి పోకుండా పకడ్బందీగా నిర్మించాలి. మండలంలో ఎలాంటి మండే పదార్థాలు టపాకులు ఉంచరాదు. మండపం పక్కన ఒక డ్రమ్ము లో నీటిని అందుబాటులో వుంచాలి. మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. డీజేలకు అనుమతి లేదు. చిన్న బాక్సులు/ మైకు కోసం స్థానిక ఏసీపి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. మండపం ఏర్పాటు చేసిన స్థలం యజమాని అనుమతి విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదు. అలాగే, భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి. రాజకీయ ప్రసంగాలు స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించ కూడదు. మండపం వద్ద మద్యపానీయాలు, తీసుకోకూడదని తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్



**విశాఖపట్నం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని మనందరం అర్థం చేసుకోవాలని నగర మేయర్ హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. సోమవారం మేయర్ దంపతులు కృష్ణాష్టమి సందర్భంగా శ్రీహరిపురం పవన్ పుత్ర నగరంలో మల్కాపురం, వెంకన్నపాలెం, గొల్ల వీధి తదితర ప్రాంతాల్లో గల శ్రీకృష్ణ మందిరం లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు.

## ధర్మారం ఉపాధ్యాయులకు సన్మానం



**ధర్మపురి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఇటీవల పదోన్నతి పొంది ధర్మారం మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య,మోతిలాల్ నాయక్, చెన్నారెడ్డి, ఆనంద్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, వసంత,హిందీ తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ శేషగిరి రావు జహంగీర్,భాస్కర్,శంకర్ నాయక్, రాజనర్సయ్య ఉపాధ్యాయులను సోమవారం కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వంగ మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ హాస్టల్ లో వన మహోత్సవం

### హాజరైన ప్రభుత్వ సలహాదారులు హెచ్.వేణుగోపాల్ రావు



**నల్లకుంట, ఆగస్ట్ 26 (నిఘా న్యూస్):** న్యూ నల్లకుంట బ్రాహ్మణ హాస్టల్ ట్రస్ట్, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హెచ్. వేణుగోపాల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని హాస్టల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు ఆయన వన సంరక్షణ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెనోవా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ టీవీ నగేష్, ఫౌండర్ ప్రెసిడెంట్ కే సురేష్ చంద్రరావు, బల్వంత్ రావు, సురేష్, రామారావు, ప్రకాష్ రావు, శ్రీకాంత్, విశ్వేశ్వరరావు, మహేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు అజయ్ కుమార్,శ్రవణ్ కుమార్, సిహెచ్ మురళీకృష్ణ, హాస్టల్ ప్రెసిడెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి వంట సామగ్రి విరాళం



**లోకేశ్వరం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని లోకేశ్వర ఆలయం సోమవారం డాక్టర్ రాంప్రసాద్, రూ.12 వేల విలువగల ప్లెట్స్,గంజులను, ఇతర వంట సామాగ్రిని ఆలయ పూజారికి డాక్టర్ రాంప్రసాద్, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద అన్నదానం చేసే భక్తులకు ఇబ్బందులు కలగకుండా వంట సామాగ్రిని అందజేసినట్లు అలాగే గ్రామ పెద్దలు ముందుకొచ్చి తలా ఓ చెయ్యేస్తే ఇంకాస్త సామగ్రి జత చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అనుమోల్,లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పర్సు అప్పగింత



**పెబ్బేరు, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలోని సంత వద్ద రోడ్డుపై పడిపోయిన పర్సును ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి బాధితుడికి సోమవారం అందజేశారు. హైదారాబాద్ కు చెందిన జహీర్ హుస్సేన్ వ్యాపార నిమిత్తం శనివారం పెబ్బేరు సంతకు వచ్చాడు.సంతకు పోయే దారిలో పర్సు పడిపోయింది. ఆ విషయాన్ని పెబ్బేరు పోలీసులకు తెలుపగా సీసీ కెమెరాల ద్వారా గుర్తించి పర్సులో ఉన్న 10వేల రూపాయలు,రెండు డెబిట్ కార్డులు, విలువైన కాగితాలు పోగొట్టుకున్న బాధితుడిని పిలిచి ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో అందజేశారు. బాధితుడు జహీర్ హుస్సేన్ సంతోషంతో ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



నారాయణపేట జిల్లా మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ కుమారుడు అమృత్ గౌడ్ (24)తమిళనాడులో జరిగినరోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ రాజేశ్వర్ గౌడ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మహబూబ్ నగర్, కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి జుట్ల శంకర్, అశోక్ గౌడ్ తదితరులు పరామర్శించారు.

*-నారాయణపేట, ఆగస్టు 26 (నిఘా న్యూస్):*

## కవాడిపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 26 (నిఘా న్యూస్):** శ్రీ కృష్ణాష్టమిని పుర స్కరించుకుని సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి కవాడిపల్లి గ్రామంలోని శ్రీశ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణుడిని తొట్టెలలో వేసే కార్యక్రమం నిర్వహించారు. అనం తరం యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కల్యాణ మండపం ఆవరణలో రాత్రికి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించబడుతుందని గ్రామంలోని యువకులు ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోలన్ శ్రీధర్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మారథాన్ రన్ లో పాల్గొన్న వలిగొండ వాసులు




**వలిగొండ, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం హైదరాబాదులో నిర్వహించిన దేశంలోనే రెండో అతిపెద్ద మారథాన్ పరుగులో పాల్గొన్న వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన సిఐ దుబ్బ కిషన్,వలిగొండ మండలం నాగారం గ్రామం చెందిన కట్ట శేఖర్ ను పలువురు అభినందించారు. సిఐ దుబ్బ కిషన్ 42 కిలోమీటర్ల ఫుల్ మార్తాన్ 4 గంటల28 నిమిషాల్లో పూర్తి చేయగా కట్ట శేఖర్ 21 కిలోమీటర్లు 2 గంటల40 నిమిషాల్లో పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంపై మక్కువ ఇష్టంతో క్రమం తప్పకుండా ప్రతిరోజు రన్నింగ్ చేస్తూ ప్రతి ఏటా హైదరాబాద్ సహా పలు నగరాల్లో నిర్వహించే పలు మారథాన్లో పాల్గొంటాము అని చెప్పారు. ఆదివారం హుస్సేన్ సాగర్ తీరాన హైదరాబాద్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి జండా ఊపి ప్రారంభించిన మరథాన్ రన్ లో 25 వేల పై చిలుకు రన్నర్స్ 10 దేశాల నుంచి పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డి నీ పరామర్శించిన మాజీమంత్రి.



**వలిగొండ, ఆగస్టు 26 (నిఘా న్యూస):** భువనగిరి జిల్లా ఈరోజు హైదరాబాద్ పట్టణంలోని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని పరామర్శించిన మాజమంత్రి లేదని ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బిక్షమయ్యగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం భాస్కర్ రెడ్డి,భువనగిరి పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, తదితరులు అనంతరం ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్నారు.

# మత్స్యశాఖ అభివృద్ధికి కృషి

## చైర్మన్ మెట్టు సాయికుమార్




**తూప్రాన్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** మెదక్ ఎఫ్డిఓ కార్యాలయంలో మత్స్యశాఖ సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ చేపల కేంద్రాన్ని సందర్శించినారు. ఈ సందర్భంగా తూప్రాన్ వాస్తవ్యుడు జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్స్ గడప దేవేందర్ ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ బొకేతో ఘనంగా సత్కరించారు. డైరెక్టర్స్ అంజయ్య కృష్ణ భాగ్య స్వామి శ్రీనివాస్ డిస్టిక్ ఎఫ్డిఓ మల్లేశం లు వారిని ఆహ్వానిస్తూ శాలువాతో సన్మానించారు. చేప పిల్లల అభివృద్ధి కేంద్రమైన మెదక్ లో ఉన్న వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకొని వాటిని అభివృద్ధి చేసి అందుబాటులో చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా మత్స్యశాఖ కార్యవర్గ సభ్యులకు భవన సముదాయం కోసం ఆయనకు అర్జీని సమర్పించారు. దానికి చైర్మన్ సానుకూలంగా స్పందించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టగలరని అధికారులకు సూచించారు. చేప పిల్లల కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుటకు తగిన నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అన్ని జిల్లాల కన్నా మొట్టమొదటిగా మెదక్ జిల్లాలో పర్యటించి ఇక్కడున్న చాప పిల్లల కేంద్రాన్ని త్వరలో ఉపయోగానికి తీసుకొస్తానని తెలిపారు. చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఒడిదుడుకులు జరగకుండా మన ప్రభుత్వం చర్య తీసుకుంటుందని నాణ్యమైన చేప పిల్లలను చెరువులో వేయడానికి చర్యలు తీసుకుంటామని మత్స్యకారులకు తెలిపారు. మహిళా సొసైటీకి వివాళింగ్ ఫండ్, మత్స్యకారులు ప్రమాదంలో చనిపోయిన వారికి రావలసినటువంటి నష్టపరిహారాన్ని త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశాన్ని మెదక్ జిల్లా డైరెక్టర్స్ పాల్గొని విజయవంతం చేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. మనకున్న చెరువులను కబ్జాలకు గురికాకుండా చూసుకోవడం డైరెక్టర్స్ బాధ్యత అని హితవు పలికారు.

## అంబర్ పేటలో మాజీ మేయర్ కృష్ణ జయంతి వేడుకలు



**అంబర్ పేట, ఆగస్ట్ 26 (నిఘా న్యూస్):** మాజీ మేయర్ కోర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ ఆశయాల కనుగుణంగా ముదిరాజులు ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని అంబర్ పేట ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం అంబర్ పేటలోని ఫోర్త్ పిల్లర్ న్యూస్ కార్యాలయంలో మాజీ మేయర్ స్వర్గీయ కృష్ణ స్వామి ముదిరాజ్ ఒక 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు తూర్పు రామచందర్ ముదిరాజ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, పుట్టి యువ ప్రవీణ్ ముదిరాజ్, గుండాల గౌతం ముదిరాజ్, బేగంపేట సతీష్ కుమార్ ముదిరాజ్, సన్నీ ముదిరాజ్, నందు ముదిరాజ్ తదితరులు పాల్గొని కృష్ణ స్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ హైదరాబాద్ నగరానికి తొలి మేయర్‌గా సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన ముదిరాజ్ సమాజానికి ఎంతో ప్రేరణగా నిలిచారని తెలిపారు. కొన్నాళ్ళు అప్పటి హైదరాబాదు రాజ్య ప్రధానమంత్రి మహారాజ్ క్రిషన్ ప్రసాద్ వద్ద కృష్ణ స్వామి ముదిరాజ్ ఆంతరంగిక కార్యదర్శిగా పని చేశారని వారు గుర్తు చేశారు. కృష్ణ స్వామి ముదిరాజ్ పేద ప్రజల కోసం, ముదిరాజ్ కులస్తుల కోసం ఎనలేని సేవలందించారని కొనియాడారు. ముదిరాజ్ కులాన్ని బీసీ డి గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సదాశివపేటలో చెరువుల కబ్జాలు తొలగించాలి

- కోట్ల రూపాయలు ప్రభుత్వ స్థలాలు అప్పనంగా మింగేశారు
- హైడ్ర అధికారులు మున్సిపాలిటీ పై దృష్టి పెట్టాలి
- టీ జే ఏ సి పట్టణ అధ్యక్షుడు ఎండి. ఖాజా



**సంగారెడ్డి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్థలాలు చెరువు కుంటలు సంరక్షణ కోసం హైడ్ర ఏర్పాటు చేయుటం టి జే ఏ సి పట్టణ అధ్యక్షుడు ఎండి ఖాజా హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టయని ఆరోపించారు. ప్రజలు అధికారం కల్పిస్తే తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెరువులు కుంటలను అనా న్యక్రాంతం చేశారని తెలిపారు.మున్సిపాలిటీ అభివృద్ధి దేవుడు ఎగురుగని రాజకీయ పార్టీల నాయకుల ఆ సంవృద్ధి ఉందని అన్నారు.సదాశివపేట సంగారెడ్డి మున్సిపాలిటీ కోట్ల రూపాయలు విలువులగల చెరువులు కుంటలు కబ్జాలకు గుర్తైనవిన తెలిపారు.వీటి వీటి పై సమగ్ర నివేదికలు హైడ్ర అధికారులకు సమర్పించ నున్నామని తెలిపారు. సదాశివపేట లో ఉబచెరువు రేహమాత్ నగర్ ఫయాజ్ నగర్ సాయి బాబా5మందిరం గురునగర్ సంగారెడ్డిలో శివాజీనగర్ సోమేశ్వరవాడ నాల్ సాబ్ గడ్డ,రాజంపేట కల్వకుంట ఎఫ్ అర్ ఎస్ పోతి రెడ్డిపల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు చెరువులు కబ్జాలకు గురినవని అన్నారు.రాష్ట ప్రభుత్వం జిల్లా కలక్టర్ స్పందించి ఈ దురాక్రమణకు తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల పై నకిలీ పత్రాలు సృష్టించి అమ్ముకునే రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు చేపట్టాలని అన్నారు. టి జే ఏ సి జిల్లా కమిటీ రాష్ట ముఖ్య మంత్రి కలసి వినతులు అందజేయ నున్నదని పేర్కొన్నారు.

## ముగిసిన యోగా పోటీల ఎంపిక




### రాష్ట్ర స్థాయికి 60 మంది యోగ క్రీడాకారులు

**వరంగల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రారంభమైన హనుమకొండ వరంగల్ జిల్లాల స్థాయిల యోగా పోటీల ఎంపిక సోమవారం ముగింపు కార్యక్రమం జరిగినద ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్న వజ్జుల సోంబాబు శర్మ హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడలలో రాణించాలి అన్నారు, తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ హనుమకొండ జిల్లాల యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎనిమిదవ జిల్లా స్థాయిలో క్రీడాకారుల ఎంపిక పోటీలు ముగిశాయి ఈ పోటీలలో 60 మంది గెలుపొందారు విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు . కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి బొలిశెట్టి కమలాకర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగ పోటీలో గెలుపొందిన క్రీడాకారులను ఎంపిక జరిగినది ఈనెల ఆగస్టు 31, సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ యోగ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కుండే కిరణ్. యోగ అసోసియేషన్ కమిటీ సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు, యోగా అసోసియేషన్ జిల్లా కోశాధికారి పాకాల రవిందర్, పాషా నారాయణ, హన్మకొండ లయన్స్ క్లబ్ కోశాధికారి కిరణ్మయి రజిత, జ్యోతి ప్రేమలత యోగా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి సర్కిల్ వినాయకనగర్ డివిజన్ లోని నవ భారత్ కాలనిలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో కార్పొరేటర్ శ్యానం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. విష్ణుభట్ల రామచందర్ రావు, విజయకుమార్, యల్లయ్య, సూర్య నారాయణ మూర్తి తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.

*-మల్కాజిగిరి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):*

## నేడు కృష్ణాష్టమి వేడుకలు




**వరంగల్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో మంగళవారం నిర్వహించబడే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీకృష్ణాష్టమి కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనే క్రీడాకారులు సాయంత్రము నాలుగు గంటల లోపు తమ తమ టీం పేర్లను కమిటీ సభ్యుల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు. శ్రీ కృష్ణాష్టమి ఉట్ల పండుగ రంగసాయిపేట మహంకాళి దేవస్థాన ప్రాంగణంలో సోమవారం స్థానిక కార్పొరేటర్ శ్రీ కృష్ణాష్టమి కమిటీ సభ్యులు ఏర్పాట్లను పరిశీలించారు. కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.




మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ మధురానగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవతార మూర్తి జన్మాష్టమి పర్వదినం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో కాలనీ సభ్యులతో కలిసి పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి.

*-బాలాపూర్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):*

## కృష్ణాష్టమి వేషాలతో అలరించిన చిన్నారులు





**తూప్రాన్, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** శ్రీకృష్ణ అష్టమి రోజున తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఒక కుటుంబంలో గోపి గోపికలుగా వేషధారణలో ఎంతో అల్లరుగా ముద్దుగా వేశాలతో అలరించిన చిన్నారులు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు ఆందోళన

**ఖమ్మం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు నేడొక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నాంచుడు ధోరణిని అవలంభిస్తూ జిల్లా రైతాంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తుందని రైతులు ఆవేదనలో ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం చెపుతున్నట్లుగా రుణమాఫీ అమలు కాలేదని ఖమ్మంజిల్లాలో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని రమేష్, గోవిందరావు లు తెలిపారు. రకరకాల కొర్రీలు పెట్టి సాంకేతిక కారణాలు సాకుగా చూపుతూ రుణమాఫీ చేయడం లేదని వారు ఆరోపించారు. ఎటువంటి షరతులు లేకుండా అర్హత కలిగిన రైతులందరికీ రెండు లక్షల లోపు రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన జరుగుతుందని ఆందోళనలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు పాల్గొంటారని వారు తెలిపారు. రుణమాఫీ కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద జరగనున్న ఆందోళనకు సిపిఐ ఖమ్మం జిల్లా సమితి పూర్తి మద్దతును ఇస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెప్పే లెక్కలకు వాస్తవానికి మధ్య తేడా ఉందన్నారు. ఖమ్మంజిల్లాలో కనిష్టంగా రుణమాఫీ జరిగిందని దీనిని నిరసిస్తూ రైతులు జరిపే ఆందోళనలో సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.



మల్కాజిగిరి సర్కిల్ పరిధి మౌలాలి డివిజన్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుగాయి. డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడి వేషాధారణలతో అందరిని ఆకర్షించారు.

*-మల్కాజిగిరి, ఆగస్టు 26 (నిఘా న్యూస్):*



## బాధిత కుటుంబాలను పరామర్శించిన పొంగులేటి



**ఖమ్మం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి మేదరబస్తీలో కౌన్సిలర్ పూర్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని ,ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరం అల్లీపురం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన శీతల రామసంగం తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని, సహకారనగర్ లో కిలారు రామకృష్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ఇంకా పలువురు మృతుల కుటుంబాలను కూడా మంత్రి పొంగులేటి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెనిగళ్ళ నాగేశ్వరరావుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ అంటేనే మొండిచేయి చూపడం

### రుణమాఫీపై మరోమారు కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్26(నిఘా న్యూస్):** రైతు రుణమాఫీ అంశంలో బీఆర్ఎస్ నేతల ఆరోపణలు ఆగడం లేదు.పూర్తి రుణ మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్తున్నారు. కానీ రుణమాఫీ ఓ బోగస్ అంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇప్పటికే ఈ పథకంపై అనేక విమర్శలు చేశారు. ఇంకా రైతులకు పూర్తిగా మాఫీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల ఖాతాల్లో నగదు వేసినట్లు గొప్పలు చెప్పుకుంటుందని మండిపడు తున్నారు. తాజాగా రుణ మాఫీ అంశంపై కేటీఆర్ మరోసారి స్పందించారు. రుణమాఫీ అయిన రైతులకన్నా కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అన్నివిధాలా అర్హత ఉన్నా ఎందుకు మాఫీ కాలేదో చెప్పేవారు లేరంటూ ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ' కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు పంట సీజన్లు గడిచినా రైతుభరోసా ఇంకా షురూ చెయ్యలేదు. జూన్‌లో వేయాల్సిన రైతు భరోసా ఆగస్టు దాటుతున్నా లబ్దిదారుల ఖాతాల్లో వెయ్యలేదు. కౌలు రైతులకు ఇస్తానన్న రూ.15వేలు ఇంకా ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12వేల హామీ ఇంకా అమలే చెయ్యలేదు. కాంగ్రెస్ అంటేనే మొండి చెయ్యి చూపించే పార్టీ అని మరోసారి తేలిపోయిందని అన్నారు.

## రాష్ట్రంలో డెంగీ మరణాలపై నిర్లక్ష్యం

### ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని కెటిఆర్ డిమాండ్

**హైదరాబాద్,ఆగస్ట్26(నిఘా న్యూస్):** రాష్ట్రంలో డెంగీ మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవు.. చాలా హాస్పిటల్స్‌లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమ్జంగ్సీ ప్రకటించాలని సీఎస్ శాంతికుమారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# నిజాలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### పాల్వంచ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి





**పాల్వంచ, ఆగస్టు 26(నిఘా న్యూస్):** జర్నలిస్టులు నిజాలను వెలికి తీయడంలో కీలకపాత్ర పోషిస్తారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్ కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను మంత్రి పొంగులేటి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని, తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.

తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కేటిపిఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరా వు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సంజీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఏ. అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీష్, వాజిద్, వై. శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు దొడ్డా రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 15 35 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటే శ్వరరావు, సిఐటియు రాష్ట్ర నా యకులు అంకిరెడ్డి నరసిం హారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో సత్కరించి, మెమొంటోలను అందజేశారు.

# ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బీజేపీ

### పారదర్శకంగా పార్టీ సభ్యత్వ నమోదు
### బీజేపీని దెబ్బతీసేందుకు దుష్ప్రచారం
### బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి



**రాజమండ్రి, ఆగస్ట్26 (నిఘా న్యూస్):** అత్యధికంగా సభ్యత్వం కలిగి ప్రపంచంలోనే అతిపెద్ద పారట్ఈగా బీజేపీ ప్రజల్లో మన్ననలు పొందిందని బీజేపీ అధ్యక్షురాలు,రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి అన్నారు. బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఎంపీ పురందరేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదు ఆన్ లైన్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టామన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బీజేపీ దేశానికి సేవ చేసే అంశాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అప్పట్లో ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. చైనాకు సంబంధించిన కమ్యూనిస్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యులతో అతిపెద్ద పార్టీగా అవతరించిందని పురందరేశ్వరి పేర్కొన్నారు. 2014 లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందరేశ్వరి తెలిపారు. ఎలాంటి అవినీతి మరకలేకుండా ప్రజాహితంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. భారత దేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల వరకూ ఉందని పురందేశ్వరి తెలిపారు. 1980 వ సంవత్సరంలో ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు 240 మందీ పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునే స్థాయికి వెళ్లిందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దుష్ప్రచారం చేశారని పురందేశ్వరి పేర్కొన్నారు. చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారన్నారు. అందువల్లనే ఎన్నికల్లో సీట్లు తగ్గాయన్నారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. రాజ్యాంగానికి కట్టుబడి పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు.

# సెజ్ బాధితులకు తక్షన పరిహారం

### మృతుల కుటుంబాలకు కోటి చొప్పన సాయం
### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విశాఖపట్నం,ఆగస్ట్26(నిఘా న్యూస్):** అనకాపల్లి జిల్లా పరవాడలోని సినర్జిన్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడ సినర్జిన్ కంపెనీ.. ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వమేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టుకొని వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం చంద్రబాబు విశాఖ వచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తు చేశారు. రెండు ఘటనలపై హోంమంత్రిగా తాను ఇక్కడే ఉండి పర్యవేక్షించానని అనిత చెప్పారు.

సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు కార్మికులకు ఒక్కక్కరికి కోటి రూపాయలు పరిహారం అందచేస్తామన్నారు. విశాఖ రెండు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం చంద్రబాబు విశాఖ వచ్చి బాధితులను పరామర్శించి ధైర్యం, భరోసా కల్పించారన్నారు. విశాఖ జిల్లాలో జరిగిన రెండు ఘటనలపై హోం మంత్రిగా తాను ఇక్కడే ఉండి పర్యవేక్షించినట్లు అనిత వెల్లడించారు. కాగా... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎసెన్షియ ఫార్మా లో ప్రమాద మృతులకు ఎలాగైతే పరిహారం చెల్లించారో.. అలాగే పరవాడ సెనర్జీస్ మృతులకు కూడా పరిహారం చెల్లించాలని యాజమాన్యంతో హోంమంత్రి అనిత మాట్లాడారు. ఈ క్రమంలో పరవాడ సెనర్జిస్ ఫార్మాలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించేందుకు అంగీకారం తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో చెక్కులను మృతుల కుటుంబాలకు సెనర్జిస్ యాజమాన్యం అందజేసింది.

## బీజేఆర్ కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** కృష్ణ జన్మాష్టమి సందర్భంగా బిజెఆర్ కాలనీలో గోపి క్రిష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షుడు కె రమేష్ యాదవ్, బిజెఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్ ఏ రహీమ్, మనెమ్మా, బిఆర్ఎస్ డివిజన్ 2 ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సత్తమ్మ, పడాల ఆనంద్, ప్రమోద్, రాజు, రమేష్ యాదవ్, వెంకటయ్య యాదవ్, కాలనీ వాసులుగగన్ కుమార్, జి.నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే



**కాప్రా ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ దేవీనగర్. వాసి మాధురి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. నష్టపోయిన మాధురి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, ఎస్ఏ. రహీమ్, సత్తమ్మ, పడాల ఆనంద్, రాజీ రెడ్డి, జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో వాతావరణ మార్పులు

### వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాల విజృంభణ
### ఇప్పటికే ఆరుగురు మృత్యువాత



**హైదరాబాద్,ఆగస్ట్26(నిఘా న్యూస్):** తెలంగాణలో వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ ఫీవర్స్‌తో ఒకే రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామంలో ఈడుపుగంటి సామ్రాజ్యం (67) అనే మహిళకు వారం కింద జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరారు. అక్కడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అటు, ఇదే మండలం బ్రహ్మళకుంటకు చెందిన బానోతు కృష్ణ (50)కు వారం కింద ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల కిందటే ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. అలాగే, కామారెడ్డి - సదాశివనగర్ మండలంలోని భూంపల్లికి చెందిన మనస్విని (11)కి జ్వరం రాగా కుటుంబ సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది. అటు, ఇదే కామారెడ్డి - సదాశివనగర్‌లో నరేశ్ (29) అనే వ్యక్తి డెంగీతో మృతి చెందాడు. అలాగే, కరీంనగర్ - ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) జ్వరంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇతను స్థానికంగా చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నాడు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురి కాగా కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మరోవైపు, మహబూబాబాద్ - కొత్తగూడ మండలం హనుమాన్ తండాలో రాజేందర్, సంధ్య దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులు కుమార్తెకు 5 రోజుల కిందటే జ్వరం వచ్చి తగ్గింది. స్వగ్రామంలో పని ఉందని కూతురితో కలిసి వెళ్తుండగా.. దారిలో జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమెను నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రతి జ్వరాన్ని డెంగీ అని చెప్పి చికిత్స కోసం భారీగా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. 'డెంగీ ఉదయం పూట కుట్టే ఏడిస్ దోమల ద్వారా వ్యాపించే ఓ సాధారణ జ్వరం. ఇది కార్పో వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. తీవ్ర జ్వరం, తలనొప్పి, కంటి లోపలి భాగం నొప్పి, వాంతులు, విరేచనాలు, కండరాలు, కీళ్లనొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కన్పిస్తాయి. ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గుతుంది. అవి 20 వేలకు తగ్గినా ఇబ్బంది ఉండదు. తిరిగి అవే వృద్ధి చెందుతాయి. ప్రస్తుత సీజన్‌లో జ్వరాలతో ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. మరికొందరు నిర్లక్ష్యంతో సొంత వైద్యం చేసుకుంటున్నారు. అలా కాకుండా లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యున్ని సంప్రదిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.' అని వైద్యాధికారులూ సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో డెంగీ, విష జ్వరాల విజృంభణపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 'రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతోంది. కానీ ఒక్కరోజులో 5 మంది డెంగీతో చనిపోయినట్లు వార్తాకథనాలు పేర్కొంటున్నాయి. ఈ డేటాను ఎవరు ఎందుకు దాచిపెడు తున్నారని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవని.. చాలా ఆస్పత్రుల్లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

## పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల కిరాతకం

### ప్రయాణికులపై దుండగుల కాల్పులు
### 23 మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు

**లాహోర్, ఆగస్ట్26 (నిఘా న్యూస్):** పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. కొందరు సాయుధులు రహదారిని అడ్డగించి, వాహనాల నుంచి ప్రయాణికుల్ని కిందికి దింపేసి కాల్పులు జరిపారు. బలూచిస్థాన్ లోని ముసాఖెల్ జిల్లాలో సోమవారం జరిగిన ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని డాన్ మీడియా సంస్థ వెల్లడించింది ముసాఖెల్ జిల్లాలోని రరాషమ్‌లోని రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. కొందరు సాయుధులు దారిని అడ్డగించి, అటుగా వస్తోన్న బస్సులు, ట్రక్కుల్లో నుంచి ప్రయాణికుల్ని దింపి, వారి గుర్తింపు తనిఖీ చేశారు. తర్వాత వారిపై కాల్పులు జరపడంతో 23 మంది మృతి చెందారు. అంతేగాకుండా వాహనాలకు నిప్పుపెట్టారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ప్రయాణికులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు మీడియా పేర్కొంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో పంజాబ్‌కు చెందిన ఆరుగురు కూలీలను గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు. బలూచిస్థాన్‌లోని కెచ్ జిల్లాలో ఆ దారుణం చోటుచేసుకుంది. అవి లక్షిత హత్యలని అప్పట్లో పోలీసులు పేర్కొన్నారు. 2015లో జరిగిన ఘటనలో 20 మంది నిర్మాణ రంగ కార్మికులు కన్నుమూశారు.



## ముఖ్యమంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే

**పెబ్బేరు, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం సెక్రటరీయేట్‌లోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే పలు అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ సందర్భంగా ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన ముఖ్యమంత్రికి విష్ణువర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.డీసీసీబీ చైర్మన్ గా తనకు అప్పజెప్పిన బాధ్యతలను విస్మరించకుండా సహకార సంఘాల బలోపేతానికి, అన్నదాతలకు అందజేసే రుణ ప్రక్రియలోను ఎక్కడ ఇబ్బందులు లేకుండా తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

## గణేష్ దసరా ఉత్సవాలలో డిజెలు పెట్టరాదు

**ఇల్లందు డీఎస్పీ చంద్రభాను**



**ఇల్లందు, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం నందు డీజే నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ గణేష్ దసరా ఉత్సవాలకు డీజే లు నిర్వహించరాదని.ఆ ఉత్సవ కమిటీల వద్ద ముందస్తుగా ఎలాంటి అడ్వాన్సులు తీసుకోరాదన్నారు. పోలీసు శాఖ అనుమతి లేకుండా డీజే లు ఉత్సవ కమిటీలకు ఇచ్చినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ డీజే నిర్వాహకులు పాల్గొన్నారు.

## అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ



**విశాఖపట్నం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** నేటి నుంచి విశాఖలో అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతోంది. అగ్ని వీర్ నియామక ప్రక్రియలో భాగంగా విశాఖ బీచ్ రోడ్ లో నుంచి భారీ ఆర్మీ ర్యాలీని ఇవాల్టి నుంచి భారీ ఆర్మీ ర్యాలీని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. నేటి నుంచి సెప్టెంబర్ 5 వరకు అగ్ని వీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ జరగనుంది. ప్రతిరోజు 800 నుంచి వేయి మంది అభ్యర్థుల వరకు ర్యాలీలో పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. 1600 మీటర్ల మేర ర్యాలీ జరగనుంది.

## యూరప్ దేశాల కంటే.. అత్యాధునిక టెక్నాలజీ వాహనాల సృష్టి

**ఐఐటి హైదరాబాద్ విద్యార్థులు కృషి అభినందనీయం**

**ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు**



**సంగారెడ్డి, ఆగస్టు 26(నిఘా న్యూస్):** అత్యాధునిక టెక్నాలజీ రంగంలో ప్రపంచ దేశాలకు తెలంగాణ ఐఐటి హైదరాబాద్ ఆదర్శంగా నిలువ నున్నదని రాష్ట ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం ఐ ఐటి డైరెక్టర్ మూర్తి ఆహ్వానం మేరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట ప్రభుత్వం ప్రోత్సాహం ఐఐటి విద్యార్థుల నూతన డ్రైవర్ లేని వాహనం నడుపుట ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐఐటి విద్యార్థులు నూతన టెక్నాలజీతో సృష్టించిన వాహనాలల్లో ప్రయాణం చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ముడు సంవత్సరాలుగా ఐఐటి హైదరబాద్ ఎన్నో పరిశోధనలు చేసి ఈ డ్రైవర్ లేని వాహనాలు కనుగొన్నారని తెలిపారు. ప్రపంచ దేశాలకు తల దన్నే టెక్నాలజీతో వాహనాలను సృష్టించారని పేర్కొన్నారు. ఐఐటి విద్యార్థులను అభినందించారు. కేంద్ర రాష్ట ప్రభుత్వం సమన్వయంతో నూతన టెక్నాలజీ ప్రోత్సహిస్తుందని తెలిపారు. మరిన్ని కొత్త ఆవిష్కరణలు ఐఐటి విద్యార్థులు చేపట్టాలని ఆకాంక్షించారు. టి.హబ్ ద్వార ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తుందని పేర్కొన్నారు. అమెరికా యూరప్ దేశాల కంటే కొత్త టెక్నాలజీ వాహనాలను సృష్టించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, ప్రొపెసర్ రాజ్యలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి

**బాలాపూర్ ఆగస్టు26 (నిఘా న్యూస్):** నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో మానసిక వికలాంగుల మధ్య ఉట్టి కార్యక్రమం నిర్వహించి శ్రీ కృష్ణ జన్మాష్టమి సంబరాలు అంగరంగ వైభవంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధలకు మానసిక ఒత్తిడిని దూరం చేసి వారు సంతోషంగా, మనస్సు ఉల్లాసంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి యేటా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు గిరి కుటుంబ సభ్యులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌కు హైడ్రా కావాలి

- చెరువులు,కుంటలు,ఫీడర్ ఛానళ్లను బహిరంగంగా కబ్జాకు గురయ్యాయి
- ముఖ్యమంత్రి రేవంత్‌కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, ఆగస్టు 26(నిఘా న్యూస్):** తెలంగాణలో ఇప్పుడు హైడ్రా పేరు మారుమోగుతోంది. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో హైడ్రా గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ నేపద్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా షాద్ నగర్ ప్రాంతంలో హైడ్రా అమలు కోసం స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పడంతో ఈ అంశంపై సంచలనం రేకెత్తిస్తుంది. అంతేకాదు నియోజకవర్గంలో ఉదాహరణకు కొన్ని నీటి వనరులను ధ్వంసం చేసి అక్రమాలకు పాల్పడ్డ వ్యవహారాలను కూడా ఉదాహరించడంతో ఇక షాద్ నగర్ నియోజకవర్గంలో హైడ్రా రాక కోసం మార్గం సుగమం చేస్తున్నట్టు తెలుస్తుంది. హైదరాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా విధానాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు రేకెత్తుతున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రభుత్వం ఎంతో గొప్ప సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని అమలు చేస్తుండడం విశేషం అన్నారు. ఏ ప్రభుత్వం ఏ పాలకులు చేయని ధైర్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదర్శించారని అభినందించారు.హైడ్రా తీసుకోవచ్చి అక్రమ కట్టడాలను కూల్చుతూ చెరువులు కుంటలను ఫీడర్ ఛానల్స్‌ను కాపాడుతున్న తీరును శంకర్ ప్రశంసించారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే నీటి వనరులను, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా నీటి వనరులను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ నుండి నియోజకవర్గంలోని రెడ్డిపాలెం వరకు వచ్చే ఫిరంగి కాలువ మొత్తం ధ్వంసం చేసి అక్రమ కట్టడాలు కట్టారని నీటి వనరులకు సమస్య సృష్టించారని ఎమ్మెల్యే శంకర్ సంచలన విషయాలు చెప్పారు. ఫిరంగి కాలువపై గతంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఎన్నో ఫిర్యాదులు కూడా చేశారని, ఈ సందర్భంగా గుర్తు చేయడం గమనార్హం. అదేవిధంగా ఫరూక్ నగర్‌లోని బొబ్బిలి చెరువు భూమిలో కూడా అక్రమ కట్టడాలు జరిగాయని వాటికి సంబంధించి కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని అన్నారు.మిగులు జలాలు అక్కమ చెరువు, అంచు కుంట చెరువు గత పాలకుల, రియాల్టర్ల లాభాపేక్షకు కబ్జాలకు గురయ్యాయని దీంతో నీటి వనరులకు ఎంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.అందుకోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే వెంట పిసిసి సభ్యులు మహమ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగదీశ్వరప్ప చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, గూడ వీరేశం హరినాథ్ రెడ్డి సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం తర్వాతనే మతం

- షేక్ మస్తాన్ చికిత్సకు నగదు సాయం
- విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల




**గోకవరం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** గోకవరం గ్రామనికి చెందిన షేక్ మస్తాన్ తన చాలి చాలని చిన్న పూరి గుడిసెలో నివాసం ఉంటూ, వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ ఆర్థికంగా, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. షేక్ మస్తాన్ పరిస్థితిని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన ఆయన రామసేన సభ్యులతో కలిసి షేక్ మస్తాన్ ఇంటికి వెళ్లి పూరి గుడిసెను పరిశీలించి, అనారోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయన దయనీయ స్థితిని చూసి చలించి పోయారు.తక్షణ సహాయంగా పదివేల రూపాయలు నగదను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ షేక్ మస్తాన్ కు భార్య చనిపోయిందని, పిల్లలు ఉన్నప్పటికీ దూరంగా ఉండటంతో అయన బాగోగులు చూసే వారు ఎవరు లేరని అన్నారు. భగవంతుడు అందరికీ ఒకటేనని, హిందూ క్రిస్టియన్, ముస్లిం అందరం అన్నదమ్ముల్లా కలిసికట్టుగా బ్రతకాలన్నారు. తాను ఏ మతానికి వ్యతిరేకం కాదని, అన్ని మతాలవారు నాకు సమానమేనన్నారు. ముందు మానవత్వం, తర్వాత మతం అని భగవంతుడు మట్టుకు అందరికి ఒకటేనని, కుల మతాల కతీతంగా తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద తమ్మన దొర, విశ్వ హిందూ దర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ఏసీబీ దాడులు చేసినా చర్యలు ఉండవా..?

**వేములవాడ దేవాలయంలో ఏసీబీ తనిఖీలు**

**చర్యలు తీసుకోవాలన్న స్థానికులు**



**వేములవాడ, ఆగస్టు 27 (నిఘా న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరుగాంచి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 22న ఏసీబీ వారు మూడు రోజులపాటు తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే మూడు రోజులపాటు జరిగిన తనిఖీలలో అధిక మొత్తంలో అక్రమ సరుకులు నిలువ ఉన్నట్టు కనుగొన్నట్లు అయినా గాని చర్యలు మాత్రం శూన్యమేనని ఆలయ సిబ్బంది గుసగుసలు పెట్టుకోవడం విశేషం గతంలో పలుమార్లు విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించిన ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వలన అక్రమార్జనకు అలవాటుపడ్డ అవినీతి అధికారులకు భయం లేకుండా పోయింది అందుకే ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ఏసీబీ అధికారులు తనిఖీ చేసిన ఎలాంటి చర్యలు ఉండవా అని ఆలయ సిబ్బందితో పాటు వేములవాడ పట్టణ ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా ఏసీబీ అధికారులు ప్రజల అయోమయాన్ని తొలిగేటట్టు అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులను గుర్తించి వారి ఆసులపై దాడులు నిర్వహించి వీరి బాగోతం మొత్తం బట్టబయలు చేసి ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని ప్రజలకు తెలిసేటట్టు ఏ సమయంలో నైనా దాడులు నిర్వహిస్తామని అక్రమ పద్ధతుల్లో వెళ్లే అధికారుల ఆట కట్టిస్తామని అవినీతికి పాల్పడుతున్న ఉద్యోగులపై కేసులు పెట్టి శిక్షలు పడేలా చేసి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఈ దాడులపై చర్యలు ఉండాలని కోరారు. మరెవరైనా అధికారులు అక్రమాలకు పాల్పడాలని ఆలోచన వస్తేనే భయపడేలా చర్యలు తీసుకోవాలని వేములవాడ పట్టణ ప్రజలు భక్తులు కోరుతున్నారు.

# నేతల భూ దాహానికి బలైన పేదలు




- భూ బాధితుల సదస్సును జయప్రదం చేయండి
- అన్యాక్రాంతమైన భూములను నిజమైన యజమానులకు స్వాధీన పరచాలి
- భూ కుంభ కోణాలపై వేసిన సిట్ కేసులను వేగవంతం చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

**శ్రీకాకుళం, ఆగస్టు 26 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలు జరిగాయని, రెవెన్యూ అధికారుల చేతివాటం కారణంగా పలువురు భూములను కోల్పోయి గగ్గోలు పెడుతున్నారని, రాజకీయ నాయకుల భూ దాహానికి బలైన వారికి సిపిఐ అండగా నిలుస్తుందని జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. సోమవారం శ్రీకాకుళం క్రాంతి భవనంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులతో కలిపి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ బాధితులకు వారి భూమిని వెంటనే స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన విజయవాడలో నిర్వహించే భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాజకీయ నాయకుల భూ దాహానికి ఎంతోమంది పేదలు బలి అయ్యారని అన్నారు. 22ఏ ను అడ్డం పెట్టుకొని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములు, చుక్కల భూములు, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. నకిలీ స్టాంపులతో దూర ప్రాంతాల్లో ఉన్న వారి భూములను రాజకీయ పలుకుబడి కలిగిన వారు యదేచ్ఛగా తమ పేర్లతో రాయించుకున్నారన్నారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న నాధుడు కరువయ్యారన్నారు. ఇప్పటివరకు భూ కబ్జాదారుల కోరల్లో నుండి ప్రభుత్వం భూమి స్వాధీనం చేసుకుని ఎంతమంది లబ్ధిదారులకు అందజేసిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భూ బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక, ఎవరికి చెప్పినా సమస్య తీరక రాష్ట్ర వ్యాప్తంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అటువంటి వారికి సిపిఐ అండగా నిలుస్తుందని అన్నారు. ఈనెల 28వ తేదీన జరిగే సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ సిపిఐ నాయకులు నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ సిటీగా హైదరాబాద్

- ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల వీహెచ్ సంతోషం
- మున్సిపల్ గ్రౌండ్‌ను పరిశీలించిన మాజీ ఎంపీ వీహెచ్
- స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి



**అంబర్‌పేట, ఆగస్టు 27(నిఘా న్యూస్):** యువత చెడు వ్యసనాల వైపు అలవాటు పడకుండా ఉండాలంటే యువతను క్రీడల వైపు ఆకర్షింప చేయాలని, దానికి అనుగుణంగా క్రీడ మైదానాలు, క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ నగరాన్ని కేవలం సైబర్ సిటీగా మాత్రమే కాకుండా స్పోర్ట్స్ సిటీగా డెవలప్ చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రోహన్ రెడ్డితో కలిసి సోమవారం విహెచ్ అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత మర్రి చెన్నారెడ్డి హయంలో ఈ మున్సిపల్ క్రీడా మైదానం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఆచలంచలుగా అన్ని హంగులతో ఒక పూర్తిస్థాయి మైదానాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కానీ గత ప్రభుత్వ హయాంలో క్రీడలను, క్రీడాకారులను ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో క్రీడ మైదానాలన్నీ దెబ్బతిన్నాయనిఆయన ఆరోపించారు. అంబర్ పేట మున్సిపల్ మైదానంలో ఇంటర్నేషనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించదగ్గ విధంగా రెండు పెద్ద ఒకటి చిన్న స్థాయి స్విమ్మింగ్ పూల్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అవి ఇప్పుడు అద్వాన్న దశలో ఉన్నాయని, వాటిని పునరుద్ధరించి రాబోవు రోజుల్లో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించే విధంగా మెరుగు పరచాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి,రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి విహెచ్ విజ్ఞప్తి చేశారు.దానికి అనుగుణంగా ఖేలో ఇండియాలో భాగంగా సత్వరంగా అవసరమైన కొంత క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేసి, త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి హామీ ఇచ్చారు.

## అనాధలకు అండగా అమ్మ నాన్న ఫౌండేషన్



**లోకేశ్వరం, ఆగష్టు 26 (నిఘా న్యూస్):** దుర్గా నగర్ తండాకు చెందిన లక్ష్మి అనే మహిళ నాలుగు రోజుల క్రితం పాము కాటుతో చనిపోవడం జరిగింది. రోజు కూలి పనులు చేసుకుని పిల్లలను పోషించి తల్లి చని పోవడంతో ఆ పిల్లలు కాస్తా అనాధలు అయ్యారు. ఉండడానికి ఇల్లు లేక తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతున్న సమయంలో కొందరు దాతలు ముందుకు వచ్చి మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు, ఆధ్వర్యంలో పంపించారు. అంతేకాకుండా ఇట్టి విషయాన్ని సోషల్ మీడియా ద్వారా కొందరి దాతలకు తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న దాతలు విరాళాలు పంపడం జరిగింది. వీరందరి సహాయంతో దాదాపు ఐదు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు బియ్యం పప్పు నూనెలు వంటకు సంబంధించిన ప్రతి సరుకులు అందజేయడం జరిగింది అదేవిధంగా నలుగురు పిల్లలకు నాలుగు జతల నూతన బట్టలు కొనివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయం అందించిన ప్రతి దాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు అలాగే దాతలు కాస్త పెద్ద మనసు చేసుకొని పిల్లలకి ఇల్లు రేకుల షెడ్డు కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు, బలరామ్, సుమిత్,కుమార్, క్షేమ,భీమ్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com